# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 152 బుధవారం 07 - 10 - 2026 వెల : 4/- పేజిలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



best deal
HEALTH & WEALTH
"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."
We create opportunities | 9640707117 (What's up only)




## మాజీ మావోయిస్టులను పార్టీలోకి ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 06 :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో - మిగతా 2 లో

## పేదల సొంతింటి కల సాకారం

# ఇందిరమ్మ టవర్స్‌కు వేగం

- ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పూర్తి చేస్తాం
- ముందుగా పూర్తి చేసే కాంట్రాక్టర్లకు భారీ ప్రోత్సాహకాలు
- నెల ముందుగా పూర్తిచేస్తే రూ.45 లక్షలు, 2 నెలల ముందైతే రూ.90 లక్షలు
- కుత్బుల్లాపూర్‌లో 5,218 మంది అర్హుల గుర్తింపు.. 480 మందికి ఇళ్లు
- బహిరంగ లక్కీడ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం
- 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరంతరంగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 06 :** రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పష్టం చేశారు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఏడాదిలోపే వీటిని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం వేగవంతం చేసే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పుకొచ్చారు. ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ.90 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ గాజుల రామారంలో ఇళ్ల కోసం 7 వేల మందికి పైగా దరఖాస్తు చేశారని.. వీరిలో 5,218 మందిని అర్హులుగా గుర్తించామని మంత్రి పొంగులేటి తెలిపారు. బహిరంగ లక్కీ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేశామని స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్‌లో మూడు విడతల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని వివరించారు. ప్రస్తుతం 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని - మిగతా 2 లో

## తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు



- నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లు సమర్పించారని నిర్ధారణ
- కాంట్రాక్టు నుంచి రెగ్యులరైజ్ అయ్యాక వెలుగులోకి బాగోతం
- మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లపై కొనసాగుతున్న విచారణ
- ఈ వ్యవహారంపై సీబీ-సీఐడీ విచారణకు జేఏసీ డిమాండ్

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 06 :** తెలంగాణలో నకిలీ విద్యార్హత సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లను ఇంటర్మీడియట్ విద్యాశాఖ విధుల నుంచి తొలగించింది. వారు సమర్పించిన సర్టిఫికెట్లు నకిలీవని ధ్రువీకరణ కావడంతో ఈ కఠిన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.వివరాల్లోకి వెళితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో - మిగతా 2 లో

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 06 :** ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో - మిగతా 2 లో

## భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి

- ఫ్రాన్సిస్ హాల్జెన్‌ను వరించిన పురస్కారం
- భౌతికశాస్త్రంలో ఫ్రాన్సిస్ హాల్జెన్‌కు నోబెల్ బహుమతి ప్రకటన
- ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటుకు అందించిన విశేష సేవలతో పాటు ఖగోళ మూలాలు కలిగిన అత్యుత్తమ శక్తివంతమైన న్యూట్రినోలను కనుగొన్నందుకు పురస్కారం




**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 06 :** భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతికి ఈ ఏడాది ప్రఖ్యాత శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్ ఎంపికయ్యారు. ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ ఏర్పాటుకు అందించిన విశేష సేవలతో పాటు ఖగోళ మూలాలు కలిగిన అత్యుత్తమ శక్తివంతమైన న్యూట్రినోలను కనుగొన్నందుకు ఫ్రాన్సిస్ హాల్జెన్ ఈ పురస్కారాన్ని గెలుచుకున్నారు. స్టాక్‌హోమ్‌లో జరిగిన కార్యక్రమంలో విజేత - మిగతా 2 లో

## దూసుకెళుతున్న భారత ఆర్థిక వ్యవస్థ

- 7.1 శాతంగా వరల్డ్ బ్యాంక్ ప్రకటన
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనా పెంపు
- ఏప్రిల్‌లో 6.6 శాతంగా అంచనా వేసిన ప్రపంచ బ్యాంకు
- తొలి త్రైమాసికంలో వృద్ధి 7.8 శాతంగా నమోదు కావడంతో అంచనాల సవరణ
- పారిశ్రామిక రంగం బలంగా ఉండగా, వ్యవసాయ రంగంపై రుతుపవనాల ప్రభావం
- ప్రైవేట్ వినియోగం, ఎగుమతులు వృద్ధికి కీలక చోదకాలుగా ఉంటాయని వెల్లడి - మిగతా 2 లో



## హర్మూజ్ జలసంధిలో నౌకపై దాడి

- 11 మంది భారత నావికులకు గాయాలు
- హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై మరోసారి దాడి
- పనామా నౌకపై దాడిలో 11 మంది భారతీయులకు గాయాలు
- గాయపడిన సిబ్బందిని ఒమన్ ఆసుపత్రికి తరలించి చికిత్స
- నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 06 :** ఒమన్ తీరంలోని హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణిస్తున్న పనామా జెండాతో కూడిన 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం రాకెట్ దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది భారత - మిగతా 2 లో

## ఐరాసలో గళమెత్తిన అరకు ఎంపీ




- భారత్ తరఫున కీలక ప్రసంగం
- ఐక్యరాజ్యసమితి వేదికపై భారత్ తరఫున ప్రసంగించిన అరకు ఎంపీ తనుజారాణి
- సభ్యదేశాలన్నీ బకాయిలను సకాలంలో, పూర్తిస్థాయిలో చెల్లించాలని పిలుపు
- ఐరాస అభివృద్ధి కార్యక్రమాలకు తగినన్ని నిధులు కేటాయించాలని సూచన
- నిర్ణయాలు ఏకాభిప్రాయంతో జరగడం ముఖ్యమని వ్యాఖ్య

## ఈనెల 15 నుంచి స్వయం

# ఏపీ బ్రాండ్ అమ్మకాలు

- ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు చేరాలన్న సీఎం
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించారు
- సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష
- సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 06 :** డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ మేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి కోరుకునే మహిళలు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని చెప్పారు. సంపద సృష్టికి ఉన్న అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వచ్చే - మిగతా 2 లో

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 06 :** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు.ఈ - మిగతా 2 లో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
బుధవారం 07 - 10 - 2026

# సంపాదకీయం

## మనమెక్కడ..?



పక్షం రోజులపాటు ఆసియా ఖండాన్ని ఉర్రూతలూ గించిన ఆటల పండుగకు తెరపడింది. మిరుమి ట్లుగొలిపే బాణాసంచా వెలుగులతో, సంబరాలు అంబరాన్ని తాకేలా ముగింపోత్సవాన్ని జపాన్‌లోని నగోయ నగరం ఘనంగా నిర్వహించింది. జపాన్ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తూ.. ఒకటే ఆసియా అన్న నినాదాన్ని చాటి చెప్పింది.ఈ క్రీడా మహోత్సవం ముగిశాక మన ప్రతిభాపాటవాలు ఎలా ఉన్నాయని సమీక్షించుకుంటే ఒకింత నిరాశ కలగక మానదు. మూడేళ్ల క్రితం చైనాలోని హాంగ్జౌలో జరిగిన ఆసియాడ్ విజయంతో పోల్చుకుంటే ఈ ప్రదర్శన పేలవమే. గత క్రీడల్లో 107 పతకాలతో సెంచరీ కొట్టిన మన క్రీడాకారులు.. ఈసారి అంతకంటే తక్కువగా 85 పతకాలతోనే సరిపెట్టుకోవడం క్రీడాభిమానులను బాధించింది. 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానానికి పరిమితమయ్యాం. చైనా ఏకంగా 169 స్వర్ణాలు సహా 341 పతకాలతో అగ్రస్థానంతో తన ఆధిపత్యాన్ని చాటుకోగా.. ఆతిథ్యమిచ్చిన జపాన్ 83 స్వర్ణాలతో కలిపి 269 పతకాలతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. దక్షిణ కొరియా 150 పతకాలతో నిలిచింది. గత కొన్నేళ్లుగా ఈ మూడు దేశాలే మొదటి మూడు స్థానాల్లో ఉంటూండడం గమనార్హం.ఈ మారు క్రీడల్లో మనం వంద మార్కును చేరలేకపోవడానికి ప్రధాన కారణం అథ్లెటిక్స్, షూటింగ్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో వైఫల్యం. గత క్రీడల్లో అథ్లెటిక్స్‌లో భారత్ ఆరు పసిడి పతకాలు సాధిస్తే, తాజా క్రీడల్లో కేవలం ఒకే స్వర్ణానికే పరిమితమయ్యాం. 30 మందితో జపాన్ వెళ్లిన మన షూటర్ల బృందం మూడు స్వర్ణాలు సహా పదిహేను పతకాలతోనే సరిపెట్టుకుంది. బ్యాడ్మింటన్‌లో భారీ అంచనాలున్న తెలుగు షట్లర్లు పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్‌తో పాటు లక్ష్యసేన్‌లాంటి స్టార్లు జపాన్‌లో తేలిపోయారు. బ్యాడ్మింటన్ బృందం ఈసారి టీమ్ విభాగంలో ఒక్క కాంస్యంతోనే స్వదేశానికి చేరుకుంది. నాలుగు దశాబ్దాలుగా కనీసం ఒక పతకమైనా అందుకుంటున్న టెన్నిస్ క్రీడాకారులు ఈసారి రిక్తహస్తాలతో వెనుదిరిగారు. ఆర్చరీలో మాత్రం మనోళ్లు అంచనాలను నిలబెట్టుకుంటూ తొమ్మిది పతకాలతో మెరిశారు. ప్రధానంగా తెలంగాణ అమ్మాయి చికిత, ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు జ్యోతి సురేఖ, ధీరజ్, గణేశ్ మణిరత్నం మెరుగైన ప్రదర్శన కనబరచారు. కబడ్డీ, హాకీ, క్రికెట్‌లలో అమ్మాయిలు, అబ్బాయిలు చాంపియన్లుగా నిలవడంతో భారత్ పతకాల ఖాతా విస్తరించింది. స్వర్ణాలు నెగ్గడంతో హాకీ జట్లకు 2028లో లాస్ ఏంజెల్స్ వేదికగా జరిగే ఒలింపిక్స్‌కు బెర్తులు ఖరారవడం హర్షించదగ్గ పరిణామం. ఇక పతకాలు సాధించిన మన అథ్లెట్లలో ఒక్కొక్కరిది భిన్నమైన నేపథ్యం. వీరిలో చాలామంది పేదరికం నుంచి వచ్చినవారే. అనేక కష్టాలు, కన్నీళ్లను దిగమింగుతూనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వీరి ప్రదర్శన గురించి ఎంత చెప్పినా తక్కువే.మన క్రీడాకారుల సామర్థ్యం ప్రశంసించదగినదే. సందేహం లేదు.. కానీ మొత్తంగా మన స్థానం ఎక్కడని ప్రశ్నించుకోవాలి. ప్రతిసారీ చైనాతో పోల్చుకోకున్నా.. జపాన్, దక్షిణ కొరియా, ఉజ్బెకిస్థాన్, ఇరాన్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలతో పోల్చి చూసుకుంటే ఒక రకంగా మనం చిన్నబోయినట్టే. క్రీడలకు అంతంత మాత్రమే ఆదరణ కలిగిన ఇరాన్ కూడా 19 స్వర్ణాలతో సత్తా చాటడం చూస్తే, మన ప్రదర్శన ఇంకా మెరుగవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పదేళ్ల తర్వాత అత్యున్నత క్రీడా సంగ్రామం ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ పట్టుదలగా ఉంది. ఆలోపు దేశంలో క్రీడా సంస్కృతిని మరింత పెంపొందించి నెంబర్‌వన్ కావాలన్న కృత నిశ్చయంతో ఉన్నామన్న కేంద్రం.. అందుకు తగ్గ ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలి. ప్రతిభావంతులను గుర్తించడమే కాదు.. వారిని అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేలా కృషి చేయాలి. అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించాలి. ఈసారి ఆసియాడ్ పోటీల సన్నాహకాల కోసం భారత క్రీడాకారులపై కేంద్ర ప్రభుత్వం రూ. 700 కోట్లకు పైగా వెచ్చించింది. కానీ ఇది సరిపోవడం లేదు. ఆసియాడ్‌లో కన్నా ఒలింపిక్స్‌లో పోటీ ఎక్కువగా ఉంటుంది. మరో రెండేళ్లలో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ జరగబోతున్నాయి. ఇప్పుడు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూనే, తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకు సాగాలి. అప్పుడే విశ్వ క్రీడారంగాన మన కీర్తిపతాక సగర్వంగా నిలుస్తుంది.

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత

మొదటిపేజీ తరువాయి - సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు.చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

## తెలంగాణలో 35 మంది ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల తొలగింపు

మొదటిపేజీ తరువాయి - మొదట కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేసిన వీరందరినీ 2023లో ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. అయితే, వారి విద్యార్హత పత్రాలపై అనుమానాలు రావడంతో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆ సర్టిఫికెట్లను సంబంధిత విశ్వవిద్యాలయాలకు వెరిఫికేషన్ కోసం పంపింది. పరిశీలన అనంతరం ఆ సర్టిఫికెట్లు నకిలీవని యూనివర్సిటీలు తేల్చి చెప్పాయి. దీంతో విద్యాశాఖ సదరు లెక్చరర్లకు షో-కాజ్ నోటీసులు జారీ చేసి, వారి వివరణ తీసుకున్న తర్వాత సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.ఉద్యోగాలు కోల్పోయిన వారిలో రాజన్న-సిరిసిల్ల జిల్లా నుంచి ఆరుగురు ఉండగా, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల నుంచి ముగ్గురు చొప్పున ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, నిర్మల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల నుంచి ఇద్దరేసి లెక్చరర్లు ఉన్నారు. మరో ఎనిమిది జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఈ జాబితాలో ఉన్నారు.ఇదే తరహా ఆరోపణలపై గతంలో సుమారు 10 మంది లెక్చరర్లను తొలగించినట్లు సమాచారం. ప్రస్తుతం మరో 320 మంది లెక్చరర్ల సర్టిఫికెట్లను కూడా వెరిఫికేషన్ కోసం యూనివర్సిటీలకు పంపినట్లు అధికారులు వెల్లడించారు.ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై సీబీ-సీఐడీ, విజిలెన్స్ విచారణ జరిపించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఛైర్మన్ డాక్టర్ పి. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఈ నకిలీ పత్రాలను పరిశీలించి, ధ్రువీకరించిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని ఆయన కోరారు. మోసం రుజువైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మాజీ మావోయిస్టులను పార్టీలోకి ఆహ్వానించిన కవిత



మొదటిపేజీ తరువాయి - జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు



మొదటిపేజీ తరువాయి - స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 15న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే రోజు నుంచి సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా ఎంపీలనుఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు. మహిళా సాధికారతకు వేదికగా సరస్ మేళాను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.ఐదు లక్షల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఐదు అంశాల ఆధారంగా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాలతో పాటు వ్యాపార అవకాశాల గుర్తింపుపై దృష్టి పెట్టామన్నారు. మహిళలకు 68,585 కోట్ల రుణాలతో ఆర్థిక మద్దతు అందించే ప్రణాళికను అధికారులు వివరించారు. కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణపై ప్రముఖ సంస్థలతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించామన్నారు.ఇప్పటికే విజయవంతమైన మహిళా వ్యాపారులను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి మెంటర్లుగా అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఔత్సాహిక మహిళలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థల సహకారంతో మెంటార్‌షిప్, మార్కెట్, రుణాలు, వనరులు, వ్యాపార నైపుణ్యాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

## ఐరాసలో గళమెత్తిన అరకు ఎంపీ

మొదటిపేజీ తరువాయి - అంతర్జాతీయ వేదికపై తెలుగు మహిళ, అరకు వైసీపీ ఎంపీ గుమ్మ తనుజారాణి తన గళాన్ని వినిపించారు. ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ సభ 81వ సెషన్‌లో భాగంగా జరిగిన పరిపాలన, బడ్జెట్ కమిటీ (ఐదవ కమిటీ) మొదటి అధికారిక సమావేశంలో ఆమె భారత్ తరపున ప్రాతినిధ్యం వహించి ప్రసంగించారు. ఈ కీలక సమావేశంలో ఆమె ఐరాస పనితీరు, ఆర్థిక స్థిరత్వం, సంస్కరణల ఆవశ్యకతపై భారత వాదనలను బలంగా వినిపించారు.ఈ సందర్భంగా తనుజారాణి మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణల ప్రక్రియను నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. ఐరాస ఆర్థికంగా బలంగా ఉండాలంటే సభ్య దేశాలన్నీ తమ వాటాలను ఎలాంటి షరతులు లేకుండా, సకాలంలో, పూర్తిస్థాయిలో చెల్లించాలని ఆమె స్పష్టం చేశారు. కొన్ని దేశాలు నిధులను నిలిపివేయడం లేదా ఆలస్యం చేయడం వల్ల సంస్థ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడుతుందని, దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమాలకు తగినన్ని ఆర్థిక వనరులను సమకూర్చడం చాలా ముఖ్యమని తనుజారాణి అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి 'యూఎన్80 ఇనిషియేటివ్' వంటి కార్యక్రమాలను సమర్థంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కమిటీలో ఎలాంటి నిర్ణయమైనా సభ్యదేశాల మధ్య ఏకాభిప్రాయం ద్వారా జరగడం ఉత్తమమని, ఇది సంస్థ సమర్థతను పెంచుతుందని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఐరాస పరిధిలోని ప్రత్యేక విభాగాలు, సలహా కమిటీల పాత్రలను గౌరవించాలని, వాటి పనిలో జోక్యం చేసుకోకూడదని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశాలకు హాజరైన 15 నుంచి 18 మంది సభ్యులు గల భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో తనుజారాణి కూడా ఒకరు. దేశంలోని భిన్న రాజకీయ, భౌగోళిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా ఈ బృందాన్ని ఎంపిక చేశారు. అరకు వంటి ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఒక గిరిజన మహిళ ఐరాస వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించడం గమనార్హం.

## దూసుకెళుతున్న భారత ఆర్థిక వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి - భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై ప్రపంచ బ్యాంకు తన సానుకూల అంచనాలను వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను భారత జీడీపీ వృద్ధి రేటు అంచనాను 7.1 శాతానికి పెంచుతున్నట్లు మంగళవారం వెల్లడించింది. గత ఏప్రిల్‌లో ఈ వృద్ధి అంచనా 6.6 శాతంగా ఉండగా, తాజాగా దానిని 0.5 శాతం మేర సవరించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (క్యూ1) వృద్ధి రేటు అంచనాలను మించి 7.8 శాతంగా నమోదు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన తాజా 'ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్' నివేదికలో స్పష్టం చేసింది.గత ఆర్థిక సంవత్సరంలో బలమైన పెట్టుబడులు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం కారణంగా వృద్ధి రేటు 7.8 శాతానికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఇదే ఒరవడి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతోందని, వృద్ధికి ప్రైవేట్ వినియోగమే ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుందని విశ్లేషించింది. వీటికి తోడు, అంచనాల కంటే మెరుగ్గా రాణిస్తున్న ఎగుమతులు కూడా ఆర్థిక వృద్ధికి మరింత ఊతమిస్తాయని వివరించింది.రంగాల వారీగా విశ్లేషిస్తే, పారిశ్రామిక రంగం ముందస్తు అంచనాలను మించి రాణిస్తోందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. తొలి త్రైమాసికంలో విద్యుత్ రంగం 9.3 శాతం, మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలు 7.2 శాతం వృద్ధిని సాధించాయి. అయితే, నైరుతి రుతుపవనాల లోటు కారణంగా వ్యవసాయ రంగం పనితీరు కొంత బలహీనంగా ఉండే అవకాశం ఉందని నివేదిక హెచ్చరించింది. ఆగస్టు వరకు వర్షపాతం తక్కువగా నమోదు కావడం గ్రామీణ డిమాండ్‌పై స్వల్ప ప్రభావాన్ని చూపవచ్చని అభిప్రాయపడింది.అంతర్జాతీయ అనిశ్చితుల దృష్ట్యా ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం పడవచ్చని, ఫలితంగా ప్రభుత్వ వ్యయం కొంత మేర తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అయినప్పటికీ, పటిష్ఠమైన ప్రభుత్వ పెట్టుబడులు, అనుకూల ఆర్థిక విధానాలు ఈ లోటును భర్తీ చేస్తాయని విశ్లేషించింది. సేవల రంగంలో సైతం వృద్ధి పటిష్ఠంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో వెల్లడించింది.

## హర్మూజ్ జలసంధిలో నౌకపై దాడి

మొదటిపేజీ తరువాయి - నావికులతో సహా మొత్తం 12 మంది సిబ్బంది గాయపడ్డారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఈ నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులే. దాడి జరిగిన వెంటనే ఒమన్ అధికారుల సహకారంతో గాయపడిన వారిని సమీపంలోని ఖసాబ్ నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నౌకపై జరిగిన ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. బాధితులను ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన ఒమన్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్యం సజావుగా సాగేలా చూడాలని పిలుపునిచ్చింది.

## పేదల సొంతింటి కల సాకారం.. ఇందిరమ్మ టవర్స్‌కు వేగం

మొదటిపేజీ తరువాయి - చెప్పుకొచ్చారు.ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి ఇళ్ల నిర్మాణం చేపడతామని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. లబ్ధిదారులు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. పేదల సొంతింటి కలను కార్యరూపంలోకి తెస్తున్నామని అన్నారు. 23 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎజూూణ×చీ+

## భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి

మొదటిపేజీ తరువాయి - పేరును అకాడమీ అధికారికంగా వెల్లడించింది. ఈ ఏడాది నోబెల్ బహుమతి నగదు బహుమానం 1.2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంది.ఫ్రాన్సిస్ హాల్జెన్ అంతర్జాతీయ పరిశోధకులు, ఇంజినీర్ల బృందానికి నాయకత్వం వహించి ప్రపంచానికి అద్భుతమైన పరికరాన్ని అందించారని, ఆయన పట్టుదల, శాస్త్రీయ దృక్పథం సరికొత్త ఖగోళ శాస్త్రానికి బాటలు వేశాయని నోబెల్ ఫిజిక్స్ కమిటీ ఛైర్మన్ మార్క్ పియర్స్ కొనియాడారు. బెల్జియంలో జన్మించిన 82 ఏళ్ల శాస్త్రవేత్త ఫ్రాన్సిస్ హాల్జెన్ అమెరికాలోని విస్కాన్సిన్-మాడిసన్ విశ్వవిద్యాలయంలో సేవలందిస్తున్నారు. తాను నోబెల్ బహుమతి గెలుస్తానని ముందే అంచనా వేసినప్పటికీ, ఈ ప్రకటన తనకు ఇంకా వింతగా అనిపించిందని హాల్జెన్ చెప్పారు.న్యూట్రినోలను భూత కణాలు (ఘోస్ట్ పార్టికల్స్)గా భావిస్తుంటారు. ఇవి మన చుట్టే తిరుగుతుంటాయి. న్యూట్రినోలు అనేవి ఊహించలేనంత చిన్న ద్రవ్యరాశి కలిగిన సూక్ష్మమైన విశ్వ కణాలు. అయినప్పటికీ అవి ప్రతిచోటా ఉన్నాయి. అవి సూర్యుని వంటి నక్షత్రాల నుంచి వెలువడతాయి. ప్రతి సెకనుకు లక్షల కోట్ల కణాలు మన శరీరాల గుండా దూసుకుపోతాయి. వీటిని గుర్తించడం దాదాపు అసాధ్యం. ఎందుకంటే ఈ రేణువులకు ద్రవ్యరాశి గానీ విద్యుదావేశం గానీ ఉండవు. ఇతర రేణువులతో ఢీకొట్టటమూ అంతంతే. ఈ కణాలను గుర్తించేందుకు దక్షిణ ధ్రువం వద్ద ఉన్న మంచును ఉపయోగించవచ్చని ఫ్రాన్సిస్ హాల్జెన్ కనుగొన్నారు. మంచు, కాంతి సెన్సార్లతో కూడిన ఐస్‌క్యూబ్ న్యూట్రినో అబ్జర్వేటరీ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారు. గతేడాది సబ్ అటామిక్ కణాల వింత ప్రవర్తనపై పరిశోధనలు చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలకు భౌతికశాస్త్ర నోబెల్ లభించింది. వారి క్వాంటం టన్నెలింగ్ పరిశోధనల వల్లే మెషీన్లలో అత్యంత సున్నితమైన కొలతలు సాధ్యమయ్యాయి. మెరుగైన సెల్‌ఫోన్లు, వేగవంతమైన కంప్యూటర్ల తయారీకి అది పునాది వేసింది.ఇప్పటికే 2026 నోబెల్ ప్రకటనల్లో భాగంగా వైద్యశాస్త్ర పురస్కారాన్ని ప్రకటించారు. కాంతి ద్వారా జీవకణాల్లోని అయాన్ ఛానెళ్లను నియంత్రించే పద్ధతులు, నాడి వ్యవస్థ కణాల పనితీరును అధ్యయనం చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ పురస్కారం దక్కింది. ఆప్టోజెనెటిక్స్ రంగంలో చేసిన పరిశోధనలకు గాను అమెరికాకు చెందిన కార్ల్ డిసెరోథ్, జర్మనీకి చెందిన పీటర్ హెగెమన్, జార్జ్ నగెల్‌లను నోబెల్ కమిటీ సోమవారం విజేతలుగా ప్రకటించింది. స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో ఆ ప్రకటన వెలువడింది. ఇక 2026 నోబెల్ ప్రకటనల్లో భాగంగా బుధవారం రసాయనశాస్త్రం, గురువారం సాహిత్య పురస్కారాలను ప్రకటించనున్నారు. శుక్రవారం శాంతి నోబెల్, అక్టోబర్ 12న ఆర్థికశాస్త్రంలో నోబెల్ విజేతలను వెల్లడించనున్నారు.స్వీడెన్‌కు చెందిన దిగ్గజ రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త అయిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌కు గుర్తుగా ఏటా డిసెంబర్ 10న ఈ పురస్కారాలు అందిస్తారు. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని నోబెల్ కమిటీ ఇందుకు ఎంపిక చేస్తుంది. వాస్తవానికి ఆల్‌ఫ్రెడ్ నోబెల్ జీవిత చరమాంకంలో ఒక వీలునామా రాశారు. అందులో తన జ్ఞాపకార్థం, మానవాళికి గొప్ప ప్రయోజనం చేకూర్చినవారికి నోబెల్ బహుమతి ఇవ్వాలని సూచించారు. ఇందుకోసం తన సంపద మొత్తాన్ని కేటాయించారు. దీనితో 1900 సంవత్సరం జూన్ 29న నోబెల్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయే సమయానికి, నోబెల్ ఫౌండేషన్ పరిధిలోని ఆయన ఆస్తుల విలువ రూ.29.34 కోట్లు. 2024 సంవత్సరం వచ్చేసరికి ఆయన సంపదల విలువ బాగా పెరిగిపోయి ఏకంగా రూ.2,300 కోట్లకు చేరడం విశేషం.

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

మొదటిపేజీ తరువాయి -
ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆకాశ్ వాణి భవన్ కాంప్లెక్స్ లోపల బైఠాయించిన విపక్ష నేతలు అక్కడి నుంచే తమ నిరసన తెలిపారు.నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు. ఈ విషయం దేశంమొత్తానికి తెలుసు. కానీ మేం రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రయత్నిస్తున్నాం. కొద్దిసేపటి క్రితం దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లను కలవడానికి నిర్వచన్ సదన్(ఎన్నికల ప్రధాన కార్యాలయం) వైపు వెళ్లాం. అయితే, ఈసీ కార్యాలయానికి కేవలం 50 గజాల దూరంలో పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. నాకు అర్థం కాని విషయం ఏంటంటే, కోట్లాది మంది ప్రజలు ఓట్లేసి గెలిపించిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటి ఎన్నికల కమిషనర్లు మమ్మల్ని ఎందుకు కలవడం లేదు పోలీసులు మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటున్నారు ప్రజల గొంతుకగా వచ్చిన ఎంపీలను కలవడానికే సీఈసీ నిరాకరిస్తే దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఏంటి".భారీ భద్రత నడుమ ప్రతిపక్ష ఎంపీలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని సీపీఐ ఎంపీ పి సందోశ్ కుమార్ పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్, ఇతర బలగాలతో భద్రతా సిబ్బందిని భారీగా మోహరించి సీఈసీ ప్రధాన కార్యాలయం వైపు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. మరోవైపు, విపక్షాల పాదయాత్రను అడ్డుకున్న తర్వాత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ బ్రియన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టులు తమ సమస్యకు పరిష్కారం కాదని, సీఈసీ రాజీనామా చేయాల్సిందేనని విపక్ష నేతలు స్పష్టం చేశారు. అంతవరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.కాగా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ సమయంలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 సార్లు అభ్యంతరాలు లేవనెత్తారని వార్త కథనాలు వెలువడడంతో రాజకీయంగా తీవ్ర దుమారం తలెత్తింది. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అలాగే, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం- 6లో చేసిన మార్పుపై కూడా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కూడా ఈ అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ రాజీనామా చేసి, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాలని పేర్కొంది.

## భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

**ప్రస్తుతం వైస్ చీఫ్‌గా ఉన్న దీక్షిత్‌కు పదోన్నతి**

**అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న అమర్ ప్రీత్ సింగ్**

**3,500 గంటలకు పైగా ఫైటర్ జెట్ నడిపిన అనుభవం**

**త్రివిధ దళాల సమన్వయం, ఆధునికీకరణపై దృష్టి**



భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు.నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు.వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతులు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో 4 ఇందిరమ్మ టవర్స్‌కు ఘనంగా శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 06 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: పేదల సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ టవర్స్" నిర్మాణానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్ లో ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. మంత్రులకు స్వాగతం పలికారు. కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 పేద కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని




అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రులు లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. కైసర్ నగర్‌లో నిర్మించనున్న 4 టవర్స్ ద్వారా 480 కుటుంబాలకు సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎండీ గౌతమ్ , జిల్లా కలెక్టర్ మనోచౌదరి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు అజయ్ , చరణ్ కౌశిక్ , గ్రంథాలయ చైర్మన్ శ్రీ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి ,టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నెం రాజు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ , ఎస్ టీ , ఎన్ ఎస్ యూ ఐ,ఐ ఎన్ టీ యూ సి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తై, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షించారు.

## చౌటుప్పల్ లో బర్రెల దొంగల ముఠా అరెస్ట్



**చౌటుప్పల్ అక్టోబర్ 06 ( తొలివార్త ):** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెడ్డిబావి ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పద ఆటోను ఆపారు. తప్పించుకునేందుకు యత్నించిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా బర్రెల దొంగతనాల ముఠాగా తేలింది.నిందితులు



అడ్డాడి రాఘవేంద్రరావు, దాసరి యాదయ్య,అడ్డాడి శ్రీనివాసరావు,చాపల సైదులుగా గుర్తించారు.వీరు 08-08-2026న రామ్ నగర్ కాలనీలో 2 బర్రెలు,3 దూడలు,11-09-2026న కాటమయ్య కాలనీలో ఒక బర్రె దొంగిలించి కోదాడలో విక్రయించినట్లు ఒప్పుకున్నారు.తాజాగా 04-10-2026న లింగారెడ్డిగూడెం శివారులోని షెడ్డు తాళం పగలగొట్టి బర్రెను ఎత్తుకెళ్లి అటవీ ప్రాంతంలో దాచి,నేడు కోదాడ సంతకు తరలిస్తుండగా పట్టుబడ్డారు.వారి వద్ద నుండి ఒక బర్రె,టిఎస్ 08 యుఎ 3407నెంబర్ గల ఆటో,మొబైల్ ఫోన్లు,రూ.80,000 నగదు స్వాధీనం చేసుకుని,గతంలో విక్రయించిన పశువులను కూడా రికవరీ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ జి.మన్మధకుమార్ తెలిపారు.

## గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు

**తుర్కపల్లి , అక్టోబర్ 06 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ సీత రాజు గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు గడ్డి మైసమ్మ దేవాలయం ఉత్సవాల కోసం పనులను చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



మంగ్యా నాయక్, భూసాని వెంకటేష్ ,మంగలి వెంకటేష్, పనిగట్ల లక్ష్మణ్ గౌడ్, మహాదేవుని భాను ప్రకాష్, ఎర్రవెల్లి గాలయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, లంకల రంజిత్, సత్య సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు చింత లక్ష్మయ్య ,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

## నిర్దేశించిన సమయంలో సర్ ప్రక్రియను పూర్తి చేయాలి..

**తహసిల్దార్ శ్రీనివాసరావు..**



**నూతనకల్, అక్టోబర్ 06 ( తొలివార్త ):** నిర్దేశించిన సమయంలో సర్ ప్రక్రియను పూర్తి చేయాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బి ఎల్ ఓ, సూపర్వైజర్లను కోరారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ , సూపర్వైజర్లకు సమావేశం నిర్వహించి మాట్లాడారు.నో మ్యాపింగ్, ఓటర్ లిస్టులో లాజికల్ వ్యత్యాసములు ఉన్న ఓటర్ల వివరాలను, సర్ డాక్యుమెంట్ల సేకరణ, క్లెయిమ్స్ అభ్యంతరాలను పరిశీలించారు.అనంతరం పట్టభద్రుల ఎన్నికల దరఖాస్తులను ఫారం 18 ద్వారా స్వీకరించడం వంటి విషయాలపై అవగాహన కల్పించి నిర్దేశించిన సమయంలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు మరియు అవగాహన.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 06 ( తొలివార్త ):ప్రతి నిధి.** షాపూర్‌నగర్‌లో పట్టభద్రులకు అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో



మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పట్టభద్రులకు ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడానికి అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేతనాల సమస్య పరిష్కారానికి హామీ.. వివోఏల సమ్మె విరమణ



**గుర్రంపోడు అక్టోబర్ 06 ( తొలివార్త ):** గుర్రంపోడు మండల వివోఏల 26 రోజులుగా కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెను డీఆర్డీఏ పీడీ రాజశేఖర్‌రెడ్డి హామీతో మంగళవారం విరమించారు. వేతనాల బకాయిలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని పీడీ హామీ ఇచ్చినట్లు సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ధర్నా సందర్భంగా పీడీ చర్చలకు పిలిచి సానుకూలంగా స్పందించారని, రూ.2.15 లక్షల బకాయి వేతనాలను వెంటనే చెల్లిస్తామని, మరో రూ.2.25 లక్షల కోసం సెర్ప్ సీఈఓకు ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారని తెలిపారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు చెల్లిస్తామని, ఎలాంటి కక్షసాధింపు చర్యలు ఉండవని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వేతనాల సమస్య పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడిన వివోఏలకు అభినందనలు తెలిపారు. ఈ నెల 26న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి వివోఏలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వనమాల కామేశ్వర్, సీఐటీయూ మండల కన్వీనర్ పగిడిమర్రి సర్వయ్య, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సైదమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కోతలు..

**ప్రజలకు వాతలు..!**

**సుర్వి యాదయ్య గౌడ్**

**చౌటుప్పల్, అక్టోబర్ 06 ( తొలివార్త ):** దసరా,దీపావళి పండుగల వేళ ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మోపడం సరికాదని,రూ.5,420 కోట్ల ట్రూ-అప్ ఛార్జీల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.పండుగల సమయంలో ఏ ప్రభుత్వమైనా ప్రజలకు శుభవార్తలు చెప్పి ఉపశమనం కల్పించాల్సి ఉంటుందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దసరా,దీపావళి ముందు విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపే నిర్ణయం తీసుకుందని




విమర్శించారు.తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీ.జీ.ఈ.ఆర్.సి) నిర్ణయం ప్రకారం నవంబర్ 2026 నుంచి వ్యవసాయేతర విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేయనున్నారని, నవంబర్ లో యూనిట్ కు 30 పైసలు,అనంతరం యూనిట్ కు 50 పైసల చొప్పున అదనపు ఛార్జీలు విధించనున్నట్లు తెలిపారు."పండుగల వేళ ప్రజలకు బహుమతులు ఇవ్వాల్సింది పోయి కరెంట్ బిల్లుల రూపంలో భారం మోపడం ఎంతవరకు సమంజసం?" అని సుర్వి యాదయ్య గౌడ్ ప్రశ్నించారు.ప్రజలపై ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు,జీవన వ్యయాల భారం ఉందని,ఇప్పుడు విద్యుత్ బిల్లులపై అదనపు ఛార్జీలు విధించడం సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు మరింత భారంగా మారుతుందని అన్నారు.రైతులకు సంబంధించిన రూ.2,214.99 కోట్ల ట్రూ-అప్ మొత్తాన్ని ప్రభుత్వం భరించనున్నప్పటికీ,మిగిలిన భారాన్ని ఇతర వినియోగదారులపై మోపడం తగదని పేర్కొన్నారు. ప్రజలపై అదనపు విద్యుత్ భారం మోపే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని,పండుగల సమయంలో ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## కోనేటమ్మపల్లెలో ఎస్సై మణికంఠ పల్లెనిద్ర

**నందికొట్కూరు అక్టోబర్ 06 ( తొలివార్త ):** కోనేటమ్మపల్లి: నందికొట్కూరు మండలం కోనేటమ్మపల్లి గ్రామంలో బ్రాహ్మణకొట్కూరు ఎస్సై వి. మణికంఠ పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రాత్రి బస చేసిన ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**శాంతిభద్రతలపై ఆరా..**

గ్రామంలోని శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై గ్రామస్థులతో ఎస్సై మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు**

గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్సై మణికంఠ తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## 613 మంది రైతులకు రాజముద్ర పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ

**మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య**






**కొత్తపల్లి, అక్టోబర్ 06 ( తొలివార్త ):** నందికొట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలం ఎదురుపాడు గ్రామంలో నిర్వహించిన "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 613 మంది రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌బుక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**613 మంది రైతులకు పట్టాదారు పాస్‌బుక్కులు**

**రైతులకు శెనగ విత్తనాల పంపిణీ**

రైతుల భూములకు సంబంధించిన హక్కులను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా పాస్‌బుక్కులు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రైతులకు శెనగ విత్తనాలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపురెడ్డి, గ్రామ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, అమర్నాథ్ యాదవ్, రహీమ్ ఖాన్, శేఖర్, రఫీ, మారెన్న, రవి రామకృష్ణారెడ్డి, మద్దిలేటి తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## దివీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**చౌటుప్పల్, అక్టోబర్ 06 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలంలోని దామెర మరియు తాళ్ళసింగారంలోని మోడల్ మరియు పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం "దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్" వారు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.2వ వార్డు కౌన్సిలర్ పోలెపల్లి లక్ష్మీ,దామెర ఉప సర్పంచ్ ఉప్పునూతల నర్సింహ్మా చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరిగింది. అనంతరం రూ.32,496 విలువ గల నోట్ పుస్తకాలను







ఆయా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కె.విజయ కుమారి ,కె.ప్రసన్న రాణి తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది మరియు 'దివీస్' ప్రతినిధులు బి.గోపి,బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నూతన భవనం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించిన మండల ఎంపీడీవో ముత్యాలరావు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 06 ( తొలివార్త ):** మండల పరిధిలోని సీతారామపురం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సందర్శించి, జరుగుతున్న పనులను పరిశీలించిన అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, ఈ సందర్భంగా, పనిచేస్తున్న, పని వారితో మాట్లాడుతూ పంచాయతీ భవనం పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆదేశించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రత్యేక సమావేశానికి హాజరైన

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 06 ( తొలివార్త ):** ఖమ్మం నల్గొండ వరంగల్, పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల, నేపథ్యంలో ఓటరు నమోదు కార్యక్రమంపై నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయానికి అశ్వారావుపేట,మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు భారీ కాన్వాయ్‌తో



బయలుదేరారు. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తో పాటు అశ్వరావుపేట నియోజకవర్గం లోని, సర్పంచులు ఉపసర్పంచులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

## కిడ్నీ సమస్యతో బాధపడుతున్న చిన్న పాప కు నైనిష ఫౌండేషన్ ఆర్థిక సాయం



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 06 ( తొలివార్త ):** మణుగూరు మండలంలోని మద్దులగూడెం వెళ్లే రోడ్డు వద్ద ఉన్న డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న.అశోక్ కు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు ఒక పాప, రిద్వికి, అనే పాపకు కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. కిడ్నీ సమస్య వ్యాధితో హాస్పటల్లో చికిత్స పొందుతుంది ఎం అశోక్ ఆర్థిక పరిస్థితి తో ఇబ్బందుల్లో ఉండటంతో పాపను హాస్పిటల్ చూపించే స్తోమత లేక నైనీష ఫౌండేషన్ వారిని సంప్రదించారు. ఆరోగ్య ఖర్చుల నిమిత్తం.అతని దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నైనిష ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి, రిద్వికి హాస్పిటల్ వైద్య ఖర్చులకు పాప తండ్రి అశోక్ కి. రూ.3,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నైనిష ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ సంస్థ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ మట్టపల్లి సాగర్ యాదవ్, జర్నలిస్ట్ పోదిల వీరబాబు, అడ్వకేట్ లీగల్ అడ్వైజర్. ఈర్ల రాము, జర్నలిస్ట్ మిట్టపల్లి గోపి, అడ్వకేట్ నాగార్జున రెడ్డి. మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడోజు శంకరాచారి మృతి బాధాకరం

**బీజేపీ శ్రేణుల నివాళి**



**శాలిగౌరారం, అక్టోబర్ 06 ( తొలివార్త ):** తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు పగిడోజు శంకరాచారి నిన్న సాయంత్రం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు వేముల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షులు బీరం రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు భీమనబోయిన సైదులు, యముగాని వీరేందర్, తాడోజు ఈశ్వరాచారి, దేవరకొండ అల్లయ్య, గజ్జి రవి, దొరపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన

**శాలిగౌరారం అక్టోబర్ 06 ( తొలివార్త ):** శాలిగౌరారం మండలం బైరన్ మండ గ్రామంలోని ఫంక్షణాల్లో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ నిమ్మల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భైరవుని బండ గ్రామంలో ఆరుతడి పంటల సాగుపై రైతు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



కార్బన్ మీట్ సీఈఓ పావని మరియు సిబ్బంది పాల్గొని తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే పంటలు, కలుషితం లేని సేంద్రీయ వ్యవసాయం గురించి వివరించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరిగే యాదయ్య, మాజీ సర్పంచ్ శంభయ్య, దండ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, రత్నాచారి, కడారి అంజయ్య, నరేష్, మహేందర్ రెడ్డి, రాంబాబు, ఆకుల యాదయ్య, మొగుల్ల రాములు, నిమ్మల మల్లయ్య, చాడ జితేందర్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు సర్పంచ్ శ్రీలత సుందర్ ప్రత్యేక చొరవ

**రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాల ఏర్పాటు**

**గ్రామమంతా నిఘా వలయంలోకి**

**సీఐ మన్మధకుమార్ చేతుల మీదుగా ప్రారంభం**

**చౌటుప్పల్, అక్టోబర్ 06 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచే ఉద్దేశంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్,ఎస్ఐ నర్సిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు.గ్రామానికి చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్,సత్యనారాయణలు రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాలను విరాళంగా అందించడం అభినందనీయమని సీఐ మన్మధకుమార్ పేర్కొన్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ప్రధాన కూడళ్లు,రహదారులు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్,పంచాయతీ కార్యదర్శి కే.పద్మజ,వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి,మాధగోని పరమేశ్వరి-శంకర్,అంతటి సౌజన్య-ప్రవీణ్,మాజీ సర్పంచులు చీరిక సంజీవరెడ్డి,అంతటి రమేష్‌గౌడ్ లతో పాటు గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.









# మద్యం, గంజాయి మత్తు భార్య రూ.100 ఇవ్వలేదని 5 నెలల చిన్నారిని చంపిన తండ్రి!

**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో దారుణం చోటు చేసుకుంది**

**మద్యానికి భార్య డబ్బులివ్వలేదన్న కోపంతో ఐదు నెలల కుమారుడిని కన్న తండ్రే గొంతు నులిమి హతమార్చినట్లు తెలుస్తోంది**



మద్యం మత్తులో మంచి చెడు విచక్షణ లేకుండా చేసే పనులు వారి జీవితాలను అంధకారంలోకి నెడతాయి. ఇటీవల ఇటువంటి ఘటనలు ఎక్కువ అయ్యాయనే చెప్పుకోవచ్చు. యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మద్యం మత్తులో ఏమైనా చేస్తున్నారు. తాజాగా కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే కాలయముడయ్యాడు. మానవత్వం మరిచి కర్కశంగా వ్యవహరిస్తూ, అభం శుభం తెలియని ఐదు నెలల పసికందును విచక్షణ రహితంగా హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ అత్యంత దారుణమైన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లికి చెందిన గొల్లూరు చందు అనే వ్యక్తి తీవ్రంగా గంజాయి, మద్యానికి బానిసయ్యాడు. అతని భార్య కుమారి జీవనోపాధి కోసం స్థానికంగా ఉండే ఒక హోటల్‌లో నిత్యం పనికి వెళ్తోంది. సోమవారం ఉదయం ఆమె ఎప్పటిలాగే పనికి వెళ్లగా, ఇంట్లో పసిబిడ్డ తండ్రి వద్దే ఉన్నాడు. కొద్దిసేపటికి బాబు ఆకలితో ఏడుస్తుండటంతో, చందు చిన్నారిని తల్లి పనిచేస్తున్న హోటల్ వద్దకు తీసుకెళ్లి పాలు పట్టించాడు. అనంతరం మద్యం, గంజాయి తాగేందుకు భార్యను రూ.100 అడగ్గా, ఆమె నిరాకరించింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన చందు, ఆ పసిబిడ్డను తీసుకుని తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఆ పసిబిడ్డ అనుమానాస్పద స్థితిలో మరణించాడు. తీవ్ర గంజాయి, మద్యం మత్తులోకి జారుకున్న చందు, విచక్షణ పూర్తిగా కోల్పోయి ఐదు నెలల పసిగుడ్డును గొంతు నులిమి అత్యంత క్రూరంగా కడతేర్చాడని చిన్నారి తల్లి, బంధువులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గంజాయి మత్తు మహమ్మారి ఓ నిండు నూరేళ్ల పసిప్రాణాన్ని బలితీసుకోవడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతి, విషాదం నెలకొన్నాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు.

# రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లు - ఎక్కడంటే

**రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన పోలీసు కమిషనరేట్ల పరిధిలు,సిబ్బంది,సారధ్యం వహించే అధికారి ఏ ర్యాంక్ ఉండాలన్న అంశాలతో కూడిన హోంశాఖ ఉత్తరువులు వెలువరించింది**

**కమిషనర్ ఆఫ్ పోలీసుగా ఐజి లేదా డిఐజి స్థాయి అధికార్లు ఉంటారు.**




రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన పోలీసు కమిషనరేట్ల పరిధిలు, సిబ్బంది, సారధ్యం వహించే అధికారి ఏ ర్యాంక్‌లో ఉండాలన్న అంశాలతో కూడిన హోం శాఖ ఉత్తర్వులు వెలువరించింది. కొత్తగా పోస్టులను సృష్టించకుండా పోలీసు శాఖలో వివిధ ప్రాంతాలలో ఉన్న పోస్టులను ఈ కమిషనరేట్ల పరిధిలోకి తీసుకువచ్చింది. కొత్తగా ఏర్పాటైన కమిషనరేట్లకు కమిషనర్ ఆఫ్ పోలీసుగా ఐజీ లేదా డీఐజీ స్థాయి అధికార్లు ఉంటారని వెల్లడించింది. రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజమహేంద్రవరం, గుంటూరు, కర్నూలు, తిరుపతి నగరాల కోసం కూటమి ప్రభుత్వం ఈ పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసింది. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 14(6) ప్రకారం, ఈ కమిషనరేట్లకు అధిపతులుగా వ్యవహరించే అధికారులకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు కల్పించారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్ జిల్లాల సరిహద్దులే ఈ కొత్త కమిషనరేట్ల సరిహద్దులుగా ఉంటాయని స్పష్టం చేశారు. కొత్త పోస్టులను సృష్టించడానికి బదులుగా, వివిధ శాఖల పరిధిలోని అదనపు కేడర్ పోస్టులను ఈ కమిషనరేట్లకు కేటాయించారు. వీటి నిర్వహణాగత నిర్మాణాన్ని ఖరారు చేశారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సమర్పించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ సోమవారం నాడు నాలుగు వేర్వేరు ఉత్తర్వులను జారీ చేశారు. గుంటూరు, గుంటూరు రూరల్, రాజధాని అమరావతి, తెనాలి జోన్లతో కూడిన గుంటూరు పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేశారు. ఇందులో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, గుంటూరు రూరల్, తుళ్లూరు, మంగళగిరి, తెనాలి సబ్-డివిజన్లు ఉన్నాయి. శిక్షణ విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును గుంటూరు పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. సెంట్రల్, సౌత్, నార్త్, ఈస్ట్, కొవ్వూరు సబ్-డివిజన్లను కలుపుతూ, మూడు శాంతిభద్రతల జోన్లతో రాజమహేంద్రవరం కమిషనరేట్ ఏర్పాటు చేశారు. సాంకేతిక విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును రాజమహేంద్రవరం పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆదోని, ఎమ్మిగనూరు,పత్తికొండ సబ్-డివిజన్లతో కూడిన రెండు శాంతిభద్రతల జోన్లతో కర్నూలు కమిషనరేట్ ఏర్పాటు చేశారు. సిబ్బంది,సంస్థాగత విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును కర్నూలు పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. తిరుమల, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట, శ్రీ సిటీ, పుత్తూరు, నాయుడుపేట సబ్-డివిజన్లను కలుపుతూ, తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీ సిటీ జోన్లతో తిరుపతి పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేశారు. విజయవాడ జాయింట్ పోలీస్ కమిషనర్ పోస్టును తిరుపతి కమిషనర్ పోస్టుగా మార్చారు. గుంటూరు పోలీసు కమిషనరేట్ పూర్తిగా సిఆర్ డిఎ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేశారు. ప్రధానంగా డిసిపిలు ఐదుగురు, ఆదనపు డిసిపిలు నలుగురు, ఆరుగురు ఎసిపిలు ఇందులో ఉంటారు. కింది స్థాయి సిబ్బంది ఆయా ప్రాంత పరిధిలో ఉన్నవారంతా వస్తారు. ఈ ఉత్తరువుల ప్రకారం డిజిపి చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఆదేశించారు.

# విశాఖ నేవీలో 'హనీట్రాప్' కలకలం

**పాక్ మహిళా ఏజెంట్ వలలో చిక్కిన సైలర్ అరెస్టు**

**తూర్పు నౌకాదళ కమాండ్‌లో హనీట్రాప్ వ్యవహారం కలకలం రేపుతోంది**

**పాకిస్థాన్ మహిళా ఏజెంట్ వలలో పడిన ఓ సైలర్, దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని శత్రుదేశానికి చేరవేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి**



దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం (ఈఎన్‌సీ) నుంచి రహస్యాలు మళ్లీ సముద్రం దాటుతున్నాయి. సామాజిక మాధ్యమాలను ఆయుధంగా చేసుకుంటున్న శత్రుదేశాలు పకడ్బందీగా వలపు వల (హనీట్రాప్) విసురుతున్నాయి. తాజాగా ఈఎన్‌సీకి చెందిన ఓ ఉద్యోగి హనీట్రాప్‌లో చిక్కుకుని, పాకిస్థాన్‌కు దేశ భద్రతా సమాచారాన్ని చేరవేసిన ఉదంతం కలకలం సృష్టిస్తోంది. బంగాల్‌కు చెందిన ప్రదీప్ ముఖర్జీ (31) 2014లో భారత నౌకాదళంలో చేరారు. ప్రస్తుతం విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలో సైలర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం సామాజిక మాధ్యమాల్లో అతనికి ఓ పాకిస్థాన్ మహిళా ఏజెంట్ పరిచయమైంది. ఆకర్షణీయమైన ఫొటోలతో కూడిన నకిలీ ప్రొఫైల్ ద్వారా అతన్ని బుట్టలో వేసుకుంది. ప్రదీప్‌తో ఆన్‌లైన్‌లో చాటింగ్ చేస్తూ ప్రేమాయణం సాగించింది. అతన్ని పూర్తిగా నమ్మించాక, మెల్లగా రక్షణ రంగానికి సంబంధించిన సమాచారాన్ని అడగటం ప్రారంభించింది. విశాఖ నేవల్ బేస్ నుంచి యుద్ధనౌకలు, సబ్‌మెరైన్ల రాకపోకలు, అంతర్గత కార్యకలాపాల వివరాలను ప్రదీప్ ఆమెకు చేరవేసినట్లు సమాచారం. ఈ క్రమంలో అతని డిజిటల్ కార్యకలాపాలపై అనుమానం వచ్చిన ఏపీ పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్, నౌకాదళ నిఘా వర్గాలు అతడిపై ప్రత్యేక నిఘా పెట్టాయి. పక్కా ఆధారాలు సేకరించిన అనంతరం, ప్రదీప్‌ను ఇటీవల కోయంబత్తూరులో అరెస్టు చేశాయి. విశాఖ ఈఎన్‌సీ కేంద్రంగా గతంలో కూడా భారీ హనీట్రాప్ రాకెట్ బయటపడింది. పాకిస్థాన్ గూఢచర్య సంస్థ (ఐఎస్ఐ) ఏజెంట్లు పలువురు నేవీ ఉద్యోగులకు వల వేశారు. చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా వారి నగ్న దృశ్యాలను రికార్డు చేసి బ్లాక్‌మెయిలింగ్‌కు దిగారు. భయపెట్టి యుద్ధనౌకలు, జలాంతర్గాముల కదలికలతో పాటు రక్షణ స్థావరాల లొకేషన్ల సమాచారాన్ని లాగారు. ఇందుకు ప్రతిఫలంగా హవాలా మార్గాల్లో సిబ్బందికి డబ్బులు చెల్లించారు. ఈ కుట్రను ఛేదించేందుకు అప్పట్లో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ), సెంట్రల్ ఇంటెలిజెన్స్ (ఐబీ), నౌకాదళ ఇంటెలిజెన్స్ సంస్థలు సంయుక్తంగా 'ఆపరేషన్ డాల్ఫిన్ నోస్' చేపట్టాయి. రహస్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో విశాఖపట్నం, ముంబయి, కార్వార్ నేవల్ బేస్‌లకు చెందిన సిబ్బంది, హవాలా ఏజెంట్లు కలిపి మొత్తం 11 మందిని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. తాజాగా నేవీలో మరో హనీట్రాప్ ఘటన వెలుగుచూడటంతో కేంద్ర నిఘా సంస్థలు, నేవీ ఇంటెలిజెన్స్ విభాగాలు ఉలిక్కిపడ్డాయి. సైలర్ ప్రదీప్ ముఖర్జీ, వ్యూహాత్మక ఆస్తులు, యుద్ధనౌకల సమాచారాన్ని శత్రుదేశానికి ఏ మేరకు చేరవేశాడన్న దానిపై లోతుగా విచారణ సాగిస్తున్నాయి. హవాలా లేదా డిజిటల్ రూపంలో ఏమైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణంలో ఆరా తీస్తున్నాయి. ఈ వ్యవహారంలో ప్రదీప్ ఒక్కడే ఉన్నాడా లేక నేవీ బేస్‌కు చెందిన మరికొందరు సిబ్బంది కూడా పాక్ నకిలీ ఖాతాలతో చాటింగ్ చేస్తున్నారా అని నిఘా వర్గాలు దర్యాప్తు చేస్తున్నాయి. విశాఖతో పాటు పలు కీలక స్థావరాల్లోని ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలు, సోషల్ మీడియా అకౌంట్లపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో నౌకాదళ సిబ్బంది మొబైల్ ఫోన్ల వాడకంపై నేవీ ఉన్నతాధికారులు కఠిన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# దళారుల దందాకు ఇక స్వస్తి!

**హైదరాబాద్ నుంచే డీఎల్, ఆర్సీ, కార్డుల ముద్రణ, జారీ**

**ఇకపై డీఎల్‌లు, ఆర్‌సీల కోసం ఆర్‌టీవో ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తప్పనుంది**

**ఇకపై కార్డుల ముద్రణ, జారీ ప్రక్రియ హైదరాబాద్ నుంచే జరగనుంది**

**దీంతో దళారులు, కొందరు ఉద్యోగుల అక్రమాలకు తెరపడనుంది.**




కొత్త వాహనాలను కొనుగోలు చేసిన, అమ్మిన సందర్భంలో ఆర్సీ, ఎల్ఎల్ఆర్, డీఎల్ అంటూ పలుమార్లు ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే మన అవసరాలను ఆసరాగా తీసుకొని అనేక మంది దళారులు రెచ్చిపోతుంటారు. అయితే ఇకపై ఈ సమస్యలు దూరం కానున్నాయి. వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ కార్డుల కోసం ఆర్టీవో ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన ఇబ్బందులకు తెరదించే ప్రక్రియ తుది దశకు చేరుకుంది. కార్డు ముద్రణ, జారీ ప్రక్రియను కేంద్రీకరించి హైదరాబాద్ నుంచే రాష్ట్రవ్యాప్తంగా జారీ చేసే నూతన విధానం అమలు చేసేందుకు రవాణా శాఖ సిద్ధం అవుతోంది. ఈ విధానం అమల్లోకి వస్తే కార్డుల కోసం కార్యాలయానికి పదే పదే వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. దీంతో పాటు ముఖ్యంగా దళారుల ప్రమేయాన్ని దాదాపుగా నియంత్రించవచ్చు. పైగా కొందరు ఉద్యోగుల అక్రమాలకు చెక్ పెట్టే అవకాశాలు ఉంటాయి. కార్డులు ప్రింటింగ్ చేసే గుత్తేదారు ఎంపికకు రవాణా శాఖ ఇటీవల టెండర్లకు పిలిచింది. ఈ ప్రక్రియ తుది దశకు చేరింది. గుత్తేదారులు పిలిచిన బిడ్లను తెరిచే ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. కార్డుల ముద్రణకు సంబంధించిన బిల్లులను ట్రెజరీ ద్వారా చెల్లించేలా ప్రతిపాదనలు చేశారు. అయితే ఈ బిల్లులు సకాలంలో విడుదల కాకపోతే పరిస్థితి ఏమిటనే విషయం రవాణా శాఖలో ఆందోళన కలిగిస్తోంది. గుత్తేదారుకు చెల్లింపులు ఆలస్యమైతే ముద్రణను నిలిపివేసే పరిస్థితి ఏర్పడవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే తెలంగాణ వ్యాప్తంగా ఆర్సీలు, డీఎల్ కార్డుల జారీపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుందన్న అభిప్రాయం రవాణా శాఖ అధికారుల చర్చల్లో వ్యక్తమవుతోంది. తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్లపై లైఫ్ ట్యాక్స్, త్రైమాసిన పన్ను, గ్రీన్ ట్యాక్స్, ఇతరత్రా ఫీజులు కలిపి దాదాపుగా రూ.7 వేల కోట్లకు పైనే ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఈ సొమ్ము నేరుగా రాష్ట్ర ట్రెజరీకి చేరుతోంది. వీటిలో యూజర్ ఛార్జీలు దాదాపు రూ.200 కోట్లకు పైనే ఉంటాయి. ఇంత సొమ్ము ప్రభుత్వానికి బదిలీ అవుతున్నా, అందులో రవాణా శాఖ అవసరాలకు రూ.25 కోట్లు కూడా విడుదల కావడం లేదని తెలుస్తోంది. కేంద్రీకృత కార్డుల ప్రింటింగ్‌కు అవసరమైన సుమారు రూ.45 కోట్లను ట్రెజరీ చెల్లింపులపై ఆధారపడకుండా సమకూర్చుకునే అవకాశం కల్పించాలని రవాణా శాఖ ఆర్థిక శాఖను కోరినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రెండుసార్లు లేఖలు రాసినట్లు సమాచారం. ఆర్థిక శాఖ ఆమోదం కోసం రవాణా శాఖ ఎదురుచూస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 'సారథి'ని అమలు చేస్తున్నా, వాహన్ విషయంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. వాహన్ పోర్టల్‌ను త్వరగా అమలు చేయాలని మంత్రి పొన్నం ఇటీవల అధికారులకు స్పష్టం చేశారు. వాహన కొనుగోలుదారుడి వివరాల్ని డీలర్ ఈ పోర్టల్‌లో నమోదు చేస్తారు. శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు రవాణా శాఖ అధికారి డిజిటల్ అప్రూవల్ ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త వ్యక్తిగత వాహనానికి సాధారణ నంబర్ కావాలనుకుంటే వాహనం కొన్న సాయంత్రంలోపు, తప్పితే మరుసటి రోజు రిజిస్ట్రేషన్ వేగంగా పూర్తవుతుంది. అదే ఫ్యాన్సీ నంబర్ కావాలంటే రవాణా శాఖ ఆ సిరీస్‌ను విడుదల చేసేంత వరకు శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం వేచి చూడాల్సి ఉంటుంది. అదే వాణిజ్య అవసరాల కోసం కొన్న వాహనాలైతే రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీవో కార్యాలయానికి తప్పనిసరిగా వెళ్లాల్సిందే.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సభ

**విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే తహసీల్దార్ మాధవరావు**




**నల్గొండ జిల్లా/శాలిగౌరారం, అక్టోబర్ 06 ( తొలివార్త ):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని శాలిగౌరారం తహసీల్దార్ కేతావత్ మాధవరావు అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాధవరావు మాట్లాడుతూ విద్యాబోధనతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్పే ఉపాధ్యాయులే నిజమైన సమాజ నిర్మాతలని కొనియాడారు. భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ఇలా సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు పోలగాని వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీనివాసు, చామల నర్సయ్య, మన్నె దేవయాణి, చింతల నర్సింహ, బెల్లి కృష్ణమూర్తి, చివుట జ్యోతి, కోట మల్లయ్య, మందుల సైదులును శాలువాలు, మెమెంటోలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మందుల సైదులు, జడ్పీ స్కూల్ హెచ్ఎం కోట మల్లయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల ఆంజనేయులు, డీసీ మెంబర్ బుడిగె శ్రీనివాసులు, జిల్లా జీఈటీ కో-ఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, కార్యదర్శి కప్పల శ్రీకాంత్, కోశాధికారి మురారిశెట్టి కరుణాకర్, రామడుగు వెంకట్రామ శర్మ, దునక వెంకన్న, జిపివో పిల్లి యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ సోషల్ వర్కర్ లతీఫ్.



**వైరా అక్టోబర్ 06 ( తొలివార్త ):** సిరిపురం కేజీ గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నారు. పుణ్యాపురం గ్రామానికి చెందిన పొదిలా ఉమా కృష్ణవేణి అనే గర్భిణీ స్త్రీని టెస్టుల నిమిత్తం వైరా ఆస్పత్రికి తీసుకువెళ్లి టెస్టుల అనంతరం మరల గర్భిణీ స్త్రీని ఇంటి వద్ద దింపడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ లతీఫ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి సమాజంలో ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోషల్ వర్కర్ లతీఫ్ ఫోన్ నెంబర్9603747878 కి ఫోన్ చేయగలరు.

# మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలి

**నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**





**చైతన్యపురి అక్టోబర్ 05 ( తొలివార్త ):** జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళా సోదరీమణులకు సర్టిఫికెట్లను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు,ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి గార్లు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఒక కుటుంబం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని, ఒక కుటుంబం ఎదిగితే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలనే లక్ష్యంతో జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక కుట్టు నైపుణ్యాలతో పాటు బ్యూటీషియన్, మెహందీ వంటి ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడంతో పాటు, తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాది వేసుకునే అవకాశం పొందుతారని అన్నారు. మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు,నర్సిరెడ్డి,రాపోలు సుధాకర్,విశ్వ ప్రేమ్,శివాప్రకాష్, నాగలక్ష్మి,జయశ్రీ,శోభరాణి మరియు ట్రైనర్లు సునీత,భానుప్రియ,శివబిందు,అర్చన మరియు ట్రస్ట్ ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,శిక్షణ పొందిన మహిళలు,స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల విక్రయాల్లో హైదరాబాద్ జోరు

**రెండు శాతం వృద్ధి రేటు నమోదు**

**ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో గృహ విక్రయాలు 2 శాతం వృద్ధి చెంది 29,125 యూనిట్లకు చేరిందని నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది**

**దేశంలోని 8 నగరాల్లో ఇళ్ల అమ్మకాల సరళిని పేర్కొంది.**

హైదరాబాద్ నగరంలో ఇళ్లు, కార్యాలయ స్థలాలకు డిమాండ్ కొనసాగుతోంది. 2026లో మొదటి తొమ్మిది నెలల్లో నగరంలో ఇళ్ల అమ్మకాల్లో 2 శాతం వృద్ధి నమోదై 29,125 యూనిట్లకు చేరింది. 2025 ఇదే సమయంలో నమోదైన 28,649 యూనిట్లతో పోలిస్తే 2 శాతం పెరుగుదల నమోదైంది. 2018 తర్వాత ఏ సంవత్సరంలోనైనా మొదటి తొమ్మిది నెలల్లో నమోదైన అత్యధిక సంఖ్య ఇదే కావడం విశేషం. ప్రముఖ అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ 'నైట్ ఫ్రాంక్ ఇండియా' భారతీయ నివాస గృహాల మార్కెట్‌పై తన తాజా విశ్లేషణలో ఈ వివరాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 8 నగరాల్లో మొత్తం 1,41,198 గృహాల విక్రయాలు జరగ్గా, అందులో హైదరాబాద్ వాటా 15 శాతం (21,474 యూనిట్లు)గా ఉంది. 8 ప్రధాన మార్కెట్లలో నివాస గృహాల విక్రయాలు 2026లోని మొదటి తొమ్మిది నెలల్లో 2,58,238 యూనిట్ల వద్ద స్థిరంగా ఉన్నాయి. (గత ఏడాది ఇదే కాలంతో దాదాపు సమానం) మారుతున్న మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ, సొంత ఇల్లు కలిగి ఉండాలనే ఆసక్తి స్థిరంగా కొనసాగుతోందని ఈ గణాంకాల ద్వారా అర్థమవుతుంది. 2026 మూడో త్రైమాసికంలో 92,549 యూనిట్లు ప్రారంభమయ్యాయి. ఇది అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 4 శాతం ఎక్కువ. ఇన్వెంటరీ (అమ్ముడుపోని గృహాల నిల్వ) క్రమంగా పెరుగుతున్నప్పటికీ, డెవలపర్లు విక్రయాలకు అనుగుణంగా సరఫరాను సమన్వయం చేసుకుంటున్నారని నివేదిక సూచిస్తోంది. 2026 మూడో త్రైమాసికంలో కూడా విక్రయాల కంటే కొత్తగా విడుదలైన యూనిట్ల సంఖ్య ఎక్కువగా ఉండటం కొనసాగింది. హైదరాబాద్ నివాస గృహాల మార్కెట్ ప్రీమియం గృహాల వైపు మళ్లింది. 2026లో మొదటి తొమ్మిది నెలల్లో రూ.1 కోటి కంటే ఎక్కువ ధర కలిగిన ఇళ్లు మొత్తం అమ్మకాల్లో 74 శాతం వాటాను కలిగి ఉన్నాయని నైట్ ఫ్రాంక్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. అంతకు ముందు ఏడాది ఇది 68 శాతంగా ఉండేది. ఈ విభాగంలో అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 10 శాతం పెరిగి 21,474 యూనిట్లకు చేరాయని తెలిపింది.

# నడిరోడ్డుపైకి వస్తుంది - స్కూటీ డిక్కీ తెరుస్తుంది

**లంచాలు తీసుకోవడంలో మేడమ్ రూటే సెపరేటు**

**జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీతను రూ. 4 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు**

**ఆమె నగదు చేతికి తీసుకోకుండా స్కూటీలో వేయించుకోవడం ఏసీబీ అధికారులను ఆశ్చర్యపరిచింది.**

లంచాలు తీసుకోవడంలో ఆ అధికారిణి రూటే సెపరేటు. కార్యాలయం లేదా ఇంట్లో లంచం తీసుకుంటే దొరికిపోతానని ఏకంగా నడిరోడ్డునే తన అక్రమ వసూళ్లకు అడ్డాగా మార్చుకుంది. సైలెంట్‌గా ఓ స్కూటీ వేసుకొని వచ్చి, ఏం ఎరుగని అమాయకురాలిలా యాక్టింగ్ చేస్తూ డిక్కీ తెరవడం, అక్రమ సొమ్మును అందులో వేసుకొని దర్జాగా జారుకోవడం ఆ అధికారిణి తీరు. కానీ ఈసారి ఆమె స్కెచ్ బెడిసికొట్టింది. ఏకంగా రూ.15 లక్షలు డిమాండ్ చేసి ఎప్పటిలాగానే రోడ్డుమీదకు స్కూటీ వేసుకొచ్చిన మెహిదీపట్నం టౌన్ ప్లానింగ్ అధికారిణి సునీత,

# మద్యం, గంజాయి మత్తు భార్య రూ.100 ఇవ్వలేదని 5 నెలల చిన్నారిని చంపిన తండ్రి!

**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో దారుణం చోటు చేసుకుంది**

**మద్యానికి భార్య డబ్బులివ్వలేదన్న కోపంతో ఐదు నెలల కుమారుడిని కన్న తండ్రే గొంతు నులిమి హతమార్చినట్లు తెలుస్తోంది**



మద్యం మత్తులో మంచి చెడు విచక్షణ లేకుండా చేసే పనులు వారి జీవితాలను అంధకారంలోకి నెడతాయి. ఇటీవల ఇటువంటి ఘటనలు ఎక్కువ అయ్యాయనే చెప్పుకోవచ్చు. యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మద్యం మత్తులో ఏమైనా చేస్తున్నారు. తాజాగా కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే కాలయముడయ్యాడు. మానవత్వం మరిచి కర్కశంగా వ్యవహరిస్తూ, అభం శుభం తెలియని ఐదు నెలల పసికందును విచక్షణ రహితంగా హతమార్చినట్లు తెలుస్తోంది. ఈ అత్యంత దారుణమైన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లికి చెందిన గొల్లూరు చందు అనే వ్యక్తి తీవ్రంగా గంజాయి, మద్యానికి బానిసయ్యాడు. అతని భార్య కుమారి జీవనోపాధి కోసం స్థానికంగా ఉండే ఒక హోటల్‌లో నిత్యం పనికి వెళ్తోంది. సోమవారం ఉదయం ఆమె ఎప్పటిలాగే పనికి వెళ్లగా, ఇంట్లో పసిబిడ్డ తండ్రి వద్దే ఉన్నాడు. కొద్దిసేపటికి బాబు ఆకలితో ఏడుస్తుండటంతో, చందు చిన్నారిని తల్లి పనిచేస్తున్న హోటల్ వద్దకు తీసుకెళ్లి పాలు పట్టించాడు. అనంతరం మద్యం, గంజాయి తాగేందుకు భార్యను రూ.100 అడగ్గా, ఆమె నిరాకరించింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన చందు, ఆ పసిబిడ్డను తీసుకుని తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఆ పసిబిడ్డ అనుమానాస్పద స్థితిలో మరణించాడు. తీవ్ర గంజాయి, మద్యం మత్తులోకి జారుకున్న చందు, విచక్షణ పూర్తిగా కోల్పోయి ఐదు నెలల పసిగుడ్డును గొంతు నులిమి అత్యంత క్రూరంగా కడతేర్చాడని చిన్నారి తల్లి, బంధువులు, స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గంజాయి మత్తు మహమ్మారి ఓ నిండు నూరేళ్ల పసిప్రాణాన్ని బలితీసుకోవడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతి, విషాదం నెలకొన్నాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, అన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేశారు.

# రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోలీసు కమిషనరేట్లు - ఎక్కడంటే

**రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన పోలీసు కమిషనరేట్ల పరిధిలు,సిబ్బంది,సారధ్యం వహించే అధికారి ఏ ర్యాంక్ ఉండాలన్న అంశాలతో కూడిన హోంశాఖ ఉత్తరువులు వెలువరించింది**

**కమిషనర్ ఆఫ్ పోలీసుగా ఐజి లేదా డిఐజి స్థాయి అధికార్లు ఉంటారు.**




రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన పోలీసు కమిషనరేట్ల పరిధిలు, సిబ్బంది, సారధ్యం వహించే అధికారి ఏ ర్యాంక్‌లో ఉండాలన్న అంశాలతో కూడిన హోం శాఖ ఉత్తర్వులు వెలువరించింది. కొత్తగా పోస్టులను సృష్టించకుండా పోలీసు శాఖలో వివిధ ప్రాంతాలలో ఉన్న పోస్టులను ఈ కమిషనరేట్ల పరిధిలోకి తీసుకువచ్చింది. కొత్తగా ఏర్పాటైన కమిషనరేట్లకు కమిషనర్ ఆఫ్ పోలీసుగా ఐజీ లేదా డీఐజీ స్థాయి అధికార్లు ఉంటారని వెల్లడించింది. రాష్ట్రంలో నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజమహేంద్రవరం, గుంటూరు, కర్నూలు, తిరుపతి నగరాల కోసం కూటమి ప్రభుత్వం ఈ పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసింది. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 14(6) ప్రకారం, ఈ కమిషనరేట్లకు అధిపతులుగా వ్యవహరించే అధికారులకు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు కల్పించారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్ జిల్లాల సరిహద్దులే ఈ కొత్త కమిషనరేట్ల సరిహద్దులుగా ఉంటాయని స్పష్టం చేశారు. కొత్త పోస్టులను సృష్టించడానికి బదులుగా, వివిధ శాఖల పరిధిలోని అదనపు కేడర్ పోస్టులను ఈ కమిషనరేట్లకు కేటాయించారు. వీటి నిర్వహణాగత నిర్మాణాన్ని ఖరారు చేశారు. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సమర్పించిన ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ, హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ సోమవారం నాడు నాలుగు వేర్వేరు ఉత్తర్వులను జారీ చేశారు. గుంటూరు, గుంటూరు రూరల్, రాజధాని అమరావతి, తెనాలి జోన్లతో కూడిన గుంటూరు పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేశారు. ఇందులో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, గుంటూరు రూరల్, తుళ్లూరు, మంగళగిరి, తెనాలి సబ్-డివిజన్లు ఉన్నాయి. శిక్షణ విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును గుంటూరు పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. సెంట్రల్, సౌత్, నార్త్, ఈస్ట్, కొవ్వూరు సబ్-డివిజన్లను కలుపుతూ, మూడు శాంతిభద్రతల జోన్లతో రాజమహేంద్రవరం కమిషనరేట్ ఏర్పాటు చేశారు. సాంకేతిక విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును రాజమహేంద్రవరం పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఆదోని, ఎమ్మిగనూరు,పత్తికొండ సబ్-డివిజన్లతో కూడిన రెండు శాంతిభద్రతల జోన్లతో కర్నూలు కమిషనరేట్ ఏర్పాటు చేశారు. సిబ్బంది,సంస్థాగత విభాగంలోని డీఐజీ స్థాయి పోస్టును కర్నూలు పోలీస్ కమిషనర్ పోస్టుగా మార్చారు. తిరుమల, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట, శ్రీ సిటీ, పుత్తూరు, నాయుడు పేట సబ్-డివిజన్లను కలుపుతూ, తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తి, శ్రీ సిటీ జోన్లతో తిరుపతి పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేశారు. విజయవాడ జాయింట్ పోలీస్ కమిషనర్ పోస్టును తిరుపతి కమిషనర్ పోస్టుగా మార్చారు. గుంటూరు పోలీసు కమిషనరేట్ పూర్తిగా సిఆర్ డిఎ ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేశారు. ప్రధానంగా డిసిపిలు ఐదుగురు, అదనపు డిసిపిలు నలుగురు, ఆరుగురు ఎసిపిలు ఇందులో ఉంటారు. కింది స్థాయి సిబ్బంది ఆయా ప్రాంత పరిధిలో ఉన్నవారంతా వస్తారు. ఈ ఉత్తరువుల ప్రకారం డిజిపి చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ ఆదేశించారు.

# విశాఖ నేవీలో 'హనీట్రాప్' కలకలం

**పాక్ మహిళా ఏజెంట్ వలలో చిక్కిన సైలర్ అరెస్టు**

**తూర్పు నౌకాదళ కమాండ్‌లో హనీట్రాప్ వ్యవహారం కలకలం రేపుతోంది**

**పాకిస్థాన్ మహిళా ఏజెంట్ వలలో పడిన ఓ సైలర్, దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని శత్రుదేశానికి చేరవేసినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి**



దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం (ఈఎన్‌సీ) నుంచి రహస్యాలు మళ్లీ సముద్రం దాటుతున్నాయి. సామాజిక మాధ్యమాలను ఆయుధంగా చేసుకుంటున్న శత్రుదేశాలు పకడ్బందీగా వలపు వల (హనీట్రాప్) విసురుతున్నాయి. తాజాగా ఈఎన్‌సీకి చెందిన ఓ ఉద్యోగి హనీట్రాప్‌లో చిక్కుకుని, పాకిస్థాన్‌కు దేశ భద్రతా సమాచారాన్ని చేరవేసిన ఉదంతం కలకలం సృష్టిస్తోంది. బంగాల్‌కు చెందిన ప్రదీప్ ముఖర్జీ (31) 2014లో భారత నౌకాదళంలో చేరారు. ప్రస్తుతం విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలో సైలర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొన్ని నెలల క్రితం సామాజిక మాధ్యమాల్లో అతనికి ఓ పాకిస్థాన్ మహిళా ఏజెంట్ పరిచయమైంది. ఆకర్షణీయమైన ఫొటోలతో కూడిన నకిలీ ప్రొఫైల్ ద్వారా అతన్ని బుట్టలో వేసుకుంది. ప్రదీప్‌తో ఆన్‌లైన్‌లో చాటింగ్ చేస్తూ ప్రేమాయణం సాగించింది. అతన్ని పూర్తిగా నమ్మించాక, మెల్లగా రక్షణ రంగానికి సంబంధించిన సమాచారాన్ని అడగటం ప్రారంభించింది. విశాఖ నేవల్ బేస్ నుంచి యుద్ధనౌకలు, సబ్‌మెరైన్ల రాకపోకలు, అంతర్గత కార్యకలాపాల వివరాలను ప్రదీప్ ఆమెకు చేరవేసినట్లు సమాచారం. ఈ క్రమంలో అతని డిజిటల్ కార్యకలాపాలపై అనుమానం వచ్చిన ఏపీ పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్, నౌకాదళ నిఘా వర్గాలు అతడిపై ప్రత్యేక నిఘా పెట్టాయి. పక్కా ఆధారాలు సేకరించిన అనంతరం, ప్రదీప్‌ను ఇటీవల కోయంబత్తూరులో అరెస్టు చేశాయి. విశాఖ ఈఎన్‌సీ కేంద్రంగా గతంలో కూడా భారీ హనీట్రాప్ రాకెట్ బయటపడింది. పాకిస్థాన్ గూఢచర్య సంస్థ (ఐఎస్ఐ) ఏజెంట్లు పలువురు నేవీ ఉద్యోగులకు వల వేశారు. చాటింగ్, వీడియో కాల్స్ ద్వారా వారి నగ్న దృశ్యాలను రికార్డు చేసి బ్లాక్‌మెయిలింగ్‌కు దిగారు. భయపెట్టి యుద్ధనౌకలు, జలాంతర్గాముల కదలికలతో పాటు రక్షణ స్థావరాల లొకేషన్ల సమాచారాన్ని లాగారు. ఇందుకు ప్రతిఫలంగా హవాలా మార్గాల్లో సిబ్బందికి డబ్బులు చెల్లించారు. ఈ కుట్రను ఛేదించేందుకు అప్పట్లో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ), సెంట్రల్ ఇంటెలిజెన్స్ (ఐబీ), నౌకాదళ ఇంటెలిజెన్స్ సంస్థలు సంయుక్తంగా 'ఆపరేషన్ డాల్ఫిన్ నోస్' చేపట్టాయి. రహస్యంగా సాగిన ఈ ఆపరేషన్‌లో విశాఖపట్నం, ముంబయి, కార్వార్ నేవల్ బేస్‌లకు చెందిన సిబ్బంది, హవాలా ఏజెంట్లు కలిపి మొత్తం 11 మందిని అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. తాజాగా నేవీలో మరో హనీట్రాప్ ఘటన వెలుగుచూడటంతో కేంద్ర నిఘా సంస్థలు, నేవీ ఇంటెలిజెన్స్ విభాగాలు ఉలిక్కిపడ్డాయి. సైలర్ ప్రదీప్ ముఖర్జీ, వ్యూహాత్మక ఆస్తులు, యుద్ధనౌకల సమాచారాన్ని శత్రుదేశానికి ఏ మేరకు చేరవేశాడన్న దానిపై లోతుగా విచారణ సాగిస్తున్నాయి. హవాలా లేదా డిజిటల్ రూపంలో ఏమైనా ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణంలో ఆరా తీస్తున్నాయి. ఈ వ్యవహారంలో ప్రదీప్ ఒక్కడే ఉన్నాడా లేక నేవీ బేస్‌కు చెందిన మరికొందరు సిబ్బంది కూడా పాక్ నకిలీ ఖాతాలతో చాటింగ్ చేస్తున్నారా అని నిఘా వర్గాలు దర్యాప్తు చేస్తున్నాయి. విశాఖతో పాటు పలు కీలక స్థావరాల్లోని ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలు, సోషల్ మీడియా అకౌంట్లపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో నౌకాదళ సిబ్బంది మొబైల్ ఫోన్ల వాడకంపై నేవీ ఉన్నతాధికారులు కఠిన ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

# దళారుల దందాకు ఇక స్వస్తి!

**హైదరాబాద్ నుంచే డీఎల్, ఆర్సీ, కార్డుల ముద్రణ, జారీ**

**ఇకపై డీఎల్‌లు, ఆర్‌సీల కోసం ఆర్‌టీవో ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తప్పనుంది**

**ఇకపై కార్డుల ముద్రణ, జారీ ప్రక్రియ హైదరాబాద్ నుంచే జరగనుంది**

**దీంతో దళారులు, కొందరు ఉద్యోగుల అక్రమాలకు తెరపడనుంది.**




కొత్త వాహనాలను కొనుగోలు చేసిన, అమ్మిన సందర్భంలో ఆర్సీ, ఎల్ఎల్ఆర్, డీఎల్ అంటూ పలుమార్లు ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే మన అవసరాలను ఆసరాగా తీసుకొని అనేక మంది దళారులు రెచ్చిపోతుంటారు. అయితే ఇకపై ఈ సమస్యలు దూరం కానున్నాయి. వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ), డ్రైవింగ్ లైసెన్స్ కార్డుల కోసం ఆర్టీవో ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన ఇబ్బందులకు తెరదించే ప్రక్రియ తుది దశకు చేరుకుంది. కార్డు ముద్రణ, జారీ ప్రక్రియను కేంద్రీకరించి హైదరాబాద్ నుంచే రాష్ట్రవ్యాప్తంగా జారీ చేసే నూతన విధానం అమలు చేసేందుకు రవాణా శాఖ సిద్ధం అవుతోంది. ఈ విధానం అమల్లోకి వస్తే కార్డుల కోసం కార్యాలయానికి పదే పదే వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. దీంతో పాటు ముఖ్యంగా దళారుల ప్రమేయాన్ని దాదాపుగా నియంత్రించవచ్చు. పైగా కొందరు ఉద్యోగుల అక్రమాలకు చెక్ పెట్టే అవకాశాలు ఉంటాయి. కార్డులు ప్రింటింగ్ చేసే గుత్తేదారు ఎంపికకు రవాణా శాఖ ఇటీవల టెండర్లకు పిలిచింది. ఈ ప్రక్రియ తుది దశకు చేరింది. గుత్తేదారులు పిలిచిన బిడ్లను తెరిచే ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని రవాణా శాఖ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. కార్డుల ముద్రణకు సంబంధించిన బిల్లులను ట్రెజరీ ద్వారా చెల్లించేలా ప్రతిపాదనలు చేశారు. అయితే ఈ బిల్లులు సకాలంలో విడుదల కాకపోతే పరిస్థితి ఏమిటనే విషయం రవాణా శాఖలో ఆందోళన కలిగిస్తోంది. గుత్తేదారుకు చెల్లింపులు ఆలస్యమైతే ముద్రణను నిలిపివేసే పరిస్థితి ఏర్పడవచ్చనే వాదనలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే తెలంగాణ వ్యాప్తంగా ఆర్సీలు, డీఎల్ కార్డుల జారీపై ప్రభావం పడే ప్రమాదం ఉంటుందన్న అభిప్రాయం రవాణా శాఖ అధికారుల చర్చల్లో వ్యక్తమవుతోంది. తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్లపై లైఫ్ ట్యాక్స్, త్రైమాసిన పన్ను, గ్రీన్ ట్యాక్స్, ఇతరత్రా ఫీజులు కలిపి దాదాపుగా రూ.7 వేల కోట్లకు పైనే ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. ఈ సొమ్ము నేరుగా రాష్ట్ర ట్రెజరీకి చేరుతోంది. వీటిలో యూజర్ ఛార్జీలు దాదాపు రూ.200 కోట్లకు పైనే ఉంటాయి. ఇంత సొమ్ము ప్రభుత్వానికి బదిలీ అవుతున్నా, అందులో రవాణా శాఖ అవసరాలకు రూ.25 కోట్లు కూడా విడుదల కావడం లేదని తెలుస్తోంది. కేంద్రీకృత కార్డుల ప్రింటింగ్‌కు అవసరమైన సుమారు రూ.45 కోట్లను ట్రెజరీ చెల్లింపులపై ఆధారపడకుండా సమకూర్చుకునే అవకాశం కల్పించాలని రవాణా శాఖ ఆర్థిక శాఖను కోరినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే రెండుసార్లు లేఖలు రాసినట్లు సమాచారం. ఆర్థిక శాఖ ఆమోదం కోసం రవాణా శాఖ ఎదురుచూస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 'సారథి'ని అమలు చేస్తున్నా, వాహన్ విషయంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. వాహన్ పోర్టల్‌ను త్వరగా అమలు చేయాలని మంత్రి పొన్నం ఇటీవల అధికారులకు స్పష్టం చేశారు. వాహన కొనుగోలుదారుడి వివరాల్ని డీలర్ ఈ పోర్టల్‌లో నమోదు చేస్తారు. శాశ్వత రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు రవాణా శాఖ అధికారి డిజిటల్ అప్రూవల్ ఇవ్వాల్సి ఉంటుంది. కొత్త వ్యక్తిగత వాహనానికి సాధారణ నంబర్ కావాలనుకుంటే వాహనం కొన్న సాయంత్రంలోపు, తప్పితే మరుసటి రోజు రిజిస్ట్రేషన్ వేగంగా పూర్తవుతుంది. అదే ఫ్యాన్సీ నంబర్ కావాలంటే రవాణా శాఖ ఆ సిరీస్‌ను విడుదల చేసేంత వరకు శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం వేచి చూడాల్సి ఉంటుంది. అదే వాణిజ్య అవసరాల కోసం కొన్న వాహనాలైతే రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీవో కార్యాలయానికి తప్పనిసరిగా వెళ్లాల్సిందే.

# ఇళ్ల విక్రయాల్లో హైదరాబాద్ జోరు

**రెండు శాతం వృద్ధి రేటు నమోదు**

**ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో గృహ విక్రయాలు 2 శాతం వృద్ధి చెంది 29,125 యూనిట్లకు చేరిందని నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది**

**దేశంలోని 8 నగరాల్లో ఇళ్ల అమ్మకాల సరళిని పేర్కొంది.**



హైదరాబాద్ నగరంలో ఇళ్లు, కార్యాలయ స్థలాలకు డిమాండ్ కొనసాగుతోంది. 2026లో మొదటి తొమ్మిది నెలల్లో నగరంలో ఇళ్ల అమ్మకాల్లో 2 శాతం వృద్ధి నమోదై 29,125 యూనిట్లకు చేరింది. 2025 ఇదే సమయంలో నమోదైన 28,649 యూనిట్లతో పోలిస్తే 2 శాతం పెరుగుదల నమోదైంది. 2018 తర్వాత ఏ సంవత్సరంలోనైనా మొదటి తొమ్మిది నెలల్లో నమోదైన అత్యధిక సంఖ్య ఇదే కావడం విశేషం. ప్రముఖ అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ సంస్థ 'నైట్ ఫ్రాంక్ ఇండియా' భారతీయ నివాస గృహాల మార్కెట్‌పై తన తాజా విశ్లేషణలో ఈ వివరాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 8 నగరాల్లో మొత్తం 1,41,198 గృహాల విక్రయాలు జరగ్గా, అందులో హైదరాబాద్ వాటా 15 శాతం (21,474 యూనిట్లు)గా ఉంది. 8 ప్రధాన మార్కెట్లలో నివాస గృహాల విక్రయాలు 2026లోని మొదటి తొమ్మిది నెలల్లో 2,58,238 యూనిట్ల వద్ద స్థిరంగా ఉన్నాయి. (గత ఏడాది ఇదే కాలంతో దాదాపు సమానం) మారుతున్న మార్కెట్ పరిస్థితులు ఉన్నప్పటికీ, సొంత ఇల్లు కలిగి ఉండాలనే ఆసక్తి స్థిరంగా కొనసాగుతోందని ఈ గణాంకాల ద్వారా అర్థమవుతుంది. 2026 మూడో త్రైమాసికంలో 92,549 యూనిట్లు ప్రారంభమయ్యాయి. ఇది అంతకు ముందు ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 4 శాతం ఎక్కువ. ఇన్వెంటరీ (అమ్ముడుపోని గృహాల నిల్వ) క్రమంగా పెరుగుతున్నప్పటికీ, డెవలపర్లు విక్రయాలకు అనుగుణంగా సరఫరాను సమన్వయం చేసుకుంటున్నారని నివేదిక సూచిస్తోంది. 2026 మూడో త్రైమాసికంలో కూడా విక్రయాల కంటే కొత్తగా విడుదలైన యూనిట్ల సంఖ్య ఎక్కువగా ఉండటం కొనసాగింది. హైదరాబాద్ నివాస గృహాల మార్కెట్ ప్రీమియం గృహాల వైపు మళ్లింది. 2026లో మొదటి తొమ్మిది నెలల్లో రూ.1 కోటి కంటే ఎక్కువ ధర కలిగిన ఇళ్లు మొత్తం అమ్మకాల్లో 74 శాతం వాటాను కలిగి ఉన్నాయని నైట్ ఫ్రాంక్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. అంతకు ముందు ఏడాది ఇది 68 శాతంగా ఉండేది. ఈ విభాగంలో అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 10 శాతం పెరిగి 21,474 యూనిట్లకు చేరాయని తెలిపింది.

# నడిరోడ్డుపైకి వస్తుంది - స్కూటీ డిక్కీ తెరుస్తుంది

**లంచాలు తీసుకోవడంలో మేడమ్ రూటే సెపరేటు**

**జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీతను రూ. 4 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు**

**ఆమె నగదు చేతికి తీసుకోకుండా స్కూటీలో వేయించుకోవడం ఏసీబీ అధికారులను ఆశ్చర్యపరిచింది.**



లంచాలు తీసుకోవడంలో ఆ అధికారిణి రూటే సెపరేటు. కార్యాలయం లేదా ఇంట్లో లంచం తీసుకుంటే దొరికిపోతానని ఏకంగా నడిరోడ్డునే తన అక్రమ వసూళ్లకు అడ్డాగా మార్చుకుంది. సైలెంట్‌గా ఓ స్కూటీ వేసుకొని వచ్చి, ఏం ఎరుగని అమాయకురాలిలా యాక్టింగ్ చేస్తూ డిక్కీ తెరవడం, అక్రమ సొమ్మును అందులో వేసుకొని దర్జాగా జారుకోవడం ఆ అధికారిణి తీరు. కానీ ఈసారి ఆమె స్కెచ్ బెడిసికొట్టింది. ఏకంగా రూ.15 లక్షలు డిమాండ్ చేసి ఎప్పటిలాగానే రోడ్డుమీదకు స్కూటీ వేసుకొచ్చిన మెహిదీపట్నం టౌన్ ప్లానింగ్ అధికారిణి సునీత, ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికింది. మెహిదీపట్నం టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీత తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ గుర్తించింది. పద్మనాభనగర్‌లో జీ ప్లస్-3 భవనం నిర్మిస్తున్న ఓ ఇంటి యజమానిని టార్గెట్ చేసిన సునీత, భవనం అక్రమమని బెదిరింపులకు దిగింది. నిర్మాణాన్నిఅడ్డుకోకుండా ఉండాలంటే రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. రోజుల తరబడి సాగిన బేరసారాల తర్వాత చివరకు రూ.8 లక్షలకు డీల్ కుదిరింది. రూ.లక్షల్లో లంచం ఇచ్చేందుకు ఇష్టపడని బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారిణి సునీతను పట్టుకునేందుకు అధికారులు పక్కా ప్లాన్ వేశారు. ఒప్పందంలో భాగంగా తొలి విడత డబ్బులిచ్చేందుకు బాధితుడు లక్డీకాపూల్ టెలిఫోన్ భవన్ వద్దకు చేరుకున్నాడు. అప్పటికే అక్కడ ఏసీబీ అధికారులు మాటువేశారు. డబ్బులు చేతికి ఇవ్వకుండా స్కూటీ డిక్కీలో వేయాలని సునీత చెప్పింది. గతంలోనూ పలువురి నుంచి ఆమె లంచం సొమ్మును ఇదే తరహాలో డిక్కీలో వేయించుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. బాధితుడు రూ.4 లక్షలను డిక్కీలో వేయగానే సునీతను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ట్రాప్ అనంతరం తాను డబ్బులు ముట్టుకోలేదంటూ సునీత బుకాయించినట్లు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 29న ఒక ఫిర్యాదు వచ్చింది. పద్మనాభనగర్‌లో జీ ప్లస్-3 భవనం నిర్మిస్తున్న ఓ ఇంటి యజమానికి చట్టవిరుద్ధంగా నిర్మాణం చేస్తున్నట్లు నోటీసులు వచ్చాయి. నిర్మాణాన్ని అడ్డుకోకుండా ఉండాలంటే రూ.15 లక్షలు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సునీత డిమాండ్ చేసింది. బేరసారాల తర్వాత రూ.8 లక్షలకు ఒప్పుకుంది. రూ.4 లక్షల చొప్పున రెండు విడతల్లో నగదు ఇవ్వాలని చెప్పింది. నడిరోడ్డుపై రూ.4 లక్షలు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. నగదును ఆమె యాక్టీవా డిక్కీలో పెట్టించుకుంది. డబ్బు రికవరీ చేసేటప్పుడు అందులో మరో రూ.2.5 లక్షల నగదు కూడా ఉంది. దీనిపై మేం దర్యాప్తు చేస్తున్నాం. అయితే సునీత లంచం తీసుకునే విధానం ఏసీబీ అధికారులను ఆశ్చర్యపరిచింది. సునీత స్కూటీని తనిఖీ చేసిన ఏసీబీ అధికారులకు మరో ట్విస్ట్ ఎదురైంది. బాధితుడు ఇచ్చిన రూ.4 లక్షలతో పాటు అదనంగా మరో రూ.2.5 లక్షల నగదు కనిపించింది. అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందన్న విషయంపై ఏసీబీ ఆరా తీస్తోంది. ద్విచక్ర వాహనంపై వచ్చిన మరో వ్యక్తి నుంచి రూ.2.5 లక్షలను తన స్కూటీ డిక్కీలో వేయించుకున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. కొన్నేళ్లుగా పలు కేసుల్లో రావాల్సిన లంచం సొమ్మును ఇదే తరహాలో డిక్కీలో డ్రాప్ చేయించుకుంటున్న వ్యవహారంపైనా అధికారులు దృష్టి సారించారు. సునీత ఇంటితో పాటు కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నట్లు తెలిపిన అధికారులు, పూర్తైన తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు.

# పడిపోతున్న హాస్పిటల్ స్టాక్స్.. ఇప్పుడు పెట్టుబడి పెట్టొచ్చా..!



మందులు, వైద్య వినియోగ వస్తువులపై ధరల నియంత్రణకు సంబంధించిన ఆందోళనలు కఠినమైన నియంత్రణలుగా మారితే, భారతీయ ఆసుపత్రి స్టాక్‌ల ధరలు తగ్గొచ్చన బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. రంగంలోని అధిక వాల్యుయేషన్లు మార్జిన్ ఒత్తిడికి తక్కువ అవకాశం ఇస్తున్నాయని నోమురా హెచ్చరించింది. తక్షణ ఆదాయాల ప్రభావం అనిశ్చితంగా ఉన్నప్పటికీ, ఆసుపత్రుల లాభదాయకత గరిష్ట స్థాయికి చేరుకుందని ఇప్పటికే సూచిస్తున్న అనేక నిర్మాణాత్మక ఒత్తిళ్లకు, ఇటీవలి సుప్రీంకోర్టు వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోయవచ్చని విశ్లేషించింది. మందులు, వైద్య వినియోగ వస్తువులపై ప్రైవేట్ ఆసుపత్రులు వసూలు చేస్తున్న అధిక మార్క్-అప్‌లను సుప్రీంకోర్టు విమర్శించడం, సెప్టెంబర్ 30న ఆసుపత్రి స్టాక్‌లలో భారీ అమ్మకాలకు దారితీసింది.అపోలో హాస్పిటల్స్ 6 శాతం, ఫోర్టిస్ హెల్త్‌కేర్ 6 శాతం పడిపోగా, మణిపాల్, మాక్స్ హెల్త్‌కేర్, ఆస్టర్ డిఎమ్ దాదాపు 5 శాతం చొప్పున తగ్గాయి. మెదాంత 4 శాతం, కిమ్స్ 3 శాతం పడిపోయాయి. రిటైలర్లకు దాదాపు రూ. 2,700కు సరఫరా చేయబడిన ఒక క్యాన్సర్ ఔషధంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దాని ఎంఆర్‌పి రూ. 27,000గా ఉంది. కొనుగోలు ధర కంటే ఎంఆర్‌పి దాదాపు 10 రెట్లు ఎందుకు ఉందని కోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్డ్, అత్యవసర మందులపై 16 శాతం రిటైల్ మార్జిన్ పరిమితి ఉండగా, భారతదేశంలోని దాదాపు 82 శాతం మందులు నాన్-షెడ్యూల్డ్ రకానికి చెందినవని కోర్టు ప్రశ్నించింది. ూశ్రీంశీ =ముం రూ. 4.39 లక్షల నుంచి రూ. 2.25 లక్షలకు పడిపోయిన వెండి ధర.. కొనుగోలుపై నిపుణులు కీలక సూచన.. వాల్యుయేషన్లకు ఉన్న ప్రమాదం మరింత తీవ్రమైనదని ఈ బ్రోకరేజ్ సంస్థ భావిస్తోంది. గత ఐదేళ్లలో భారతీయ ఆసుపత్రి స్టాక్‌లు తీవ్రమైన రీ-రేటింగ్‌కు గురయ్యాయి. డిసెంబర్ 2019, సెప్టెంబర్ 2026 మధ్య భారతీయ ఆసుపత్రుల సగటు వాల్యుయేషన్ మల్టిపుల్ 81 శాతం పెరిగిందని నోమురా అంచనా వేసింది. దీనికి విరుద్ధంగా ఇదే కాలంలో అంతర్జాతీయ ఆసుపత్రుల సగటు వాల్యుయేషన్ మల్టిపుల్ 30 శాతం తగ్గింది. కోవిడ్‌కు ముందు ప్రపంచంలోని ఇతర ఆసుపత్రులతో పోలిస్తే సుమారు 22 శాతం డిస్కౌంట్‌తో ట్రేడ్ అవుతున్న భారతీయ ఆసుపత్రులు, ప్రస్తుతం ఏకంగా 121 శాతం ప్రీమియంతో ట్రేడ్ అవుతున్నాయి. లాభదాయకత తగ్గడం మొదలైతే ఈ ప్రీమియం ఈ రంగాన్ని బలహీనపరుస్తుందని నోమురా అభిప్రాయపడింది. ఆసుపత్రి స్టాక్‌లు ప్రస్తుతం 20ల మధ్య నుంచి అధిక స్థాయి వద్ద ట్రేడ్ అవుతుండగా, వాటి సరసమైన విలువ సుమారు 20 వద్ద ఉంటుందని భావిస్తోంది. నియంత్రణలు ప్రారంభంలో ఆసుపత్రి లాభదాయకతను ఎలా దెబ్బతీస్తాయో, అలాగే ఆసుపత్రులు చివరికి ఎలా సర్దుబాటు చేసుకోగలవో చెప్పడానికి, 2017లో కరోనరీ స్టెంట్లపై విధించిన ధరల పరిమితిని నోమురా ఒక ఉదాహరణగా వివరించింది. స్టెంట్ ధరల పరిమితి తరువాత,18లో అపోలో హాస్పిటల్స్ ప్రతి త్రైమాసికానికి దాదాపు రూ.10 కోట్ల ఆదాయం, ఎబిట్డా తగ్గుదలను చవిచూసింది. అయితే, 19 చివరి నాటికి ఈ ప్రభావం నుంచి పూర్తిగా కోలుకుంది, ఎందుకంటే ఆసుపత్రి అధిక ప్రొసీజర్ ఛార్జీల ద్వారా తక్కువ స్టెంట్ ధరలను సర్దుబాటు చేసింది. ఇప్పుడు ఆస్పత్రుల స్టాక్ ల్లో ఇన్వెస్ట్ చేయాలనుకున్నవారు.. కొద్ది రోజులు ఆగడం బెటరని నిపుణులు సూచిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కరువు ప్రకటన.. 388 మండలాలు విలవిల..సీమలోనే ఎక్కువ..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, తీవ్ర వర్షపాతం లోటు, విస్తారంగా జరిగిన పంట నష్టం నేపథ్యంలో ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 688 మండలాల్లో దాదాపు 56 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తూ.. 21 జిల్లాల పరిధిలోని 388 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా అధికారికంగా ప్రకటించింది. వీటిలో 283 మండలాలను తీవ్ర కరువు పీడిత ప్రాంతాలుగాను, 105 మండలాలను మధ్యస్థ కరువు పీడిత ప్రాంతాలుగా వర్గీకరించి ప్రత్యేక సహాయక చర్యలకు శ్రీకారం చుట్టింది. కరువు కారణంగా పొలాల్లో పైర్లు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగుకి పడిపోవడంతో అనేక ప్రాంతాల్లో పంట నష్టంతో పాటు తీవ్ర తాగునీరు, సాగునీటి కొరత తలెత్తింది. ముఖ్యంగా ఆహార, వాణిజ్య పంటలైన వరి, మొక్కజొన్న, కొబ్బరి, వేరుశనగ, కంది, పత్తి వంటి ప్రధాన పంటలపై ఈ ప్రభావం తీవ్రంగా పడటంతో రైతాంగం కోలుకోలేని దెబ్బతిన్నది. భౌగోళికంగా చూస్తే రాయలసీమ, దక్షిణ ఆంధ్రప్రదేశ్ జిల్లాలు ఈ కరువు ధాటికి అత్యంత తీవ్రంగా ప్రభావితమయ్యాయి. జలాశయాల్లో నీటి మట్టాలు పడిపోవడం, సమయానికి వర్షాలు కురవకపోవడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గడమే కాకుండా, వేసిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అయితే, ప్రభుత్వం ప్రకటించిన ఈ కరువు మండలాల సంఖ్యపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. పేదలకు గుడ్‌న్యూస్.. ఏపీలో 3 లక్షల ఇళ్లు.. రూ. 3,600 కోట్ల భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ప్రారంభం.. క్షేత్రస్థాయిలో పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ప్రభుత్వ అంచనాలు సరిగ్గా లేవని ప్రతిపక్షం లేవనెత్తుతోంది. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని అనేక ప్రాంతాలలో తీవ్ర కరువు తాండవిస్తున్నప్పటికీ, అక్కడ వర్షాభావంతో తీవ్రంగా దెబ్బతిన్న అనేక మండలాలను ప్రభుత్వం కరువు పీడిత జాబితాలో చేర్చకుండా విస్మరించిందని ఆరోపిస్తోంది. నెల్లూరుతో పాటు మిగిలిన జిల్లాల్లోనూ బాధితులకు న్యాయం జరగాలంటే కరువు పీడిత మండలాల సంఖ్యను తక్షణమే పెంచి జాబితాను విస్తరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలలో ముందే కరువు పరిస్థితులు నెలకొని, అక్కడ ప్రభుత్వాలు కరువు సహాయక చర్యలను ప్రకటించిన తర్వాతనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. వర్షాభావం, పంట నష్టం సమస్యలతో ప్రస్తుతం దక్షిణాదిలోని అనేక రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. ఈ క్రమంలో తాజా పరిస్థితులకు అనుగుణంగా బాధిత రైతులకు పరిహారం అందించడం, ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడం, మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అంతేకాకుండా, ప్రతిపక్షాల విమర్శలు, గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో జాబితా నుంచి మినహాయించిన మిగిలిన కరువు ప్రభావిత మండలాలను పునఃపరిశీలించి, అదనపు నష్టపరిహారాన్ని ప్రకటించే దిశగా అధికార యంత్రాంగం నివేదికలను సిద్ధం చేస్తోంది. కరువు మండలాల ముఖ్య వివరాలు: లి మొత్తం కరువు మండలాలు: 388 (21 జిల్లాల్లో) తీవ్ర కరువు మండలాలు: 283 లి మోస్తరు కరువు మండలాలు: 105 లి రాయలసీమ ప్రభావం: ప్రకటించిన మొత్తం కరువు మండలాల్లో అత్యధికంగా 186 మండలాలు రాయలసీమ ప్రాంతంలోనే ఉన్నాయి. అలాగే 283 తీవ్ర కరువు మండలాల్లో 159 మండలాలు సీమ జిల్లాలవే. లి గుర్తించిన విధానం: రిమోట్ సెన్సింగ్ ఇండెక్స్, వర్షపాతం, తేమ, భూగర్భ జలాలు మరియు జలాశయాలలో నీటి మట్టాల ఆధారంగా ఈ మండలాలను ఎంపిక చేశారు.

# రైతులు ఆ పని చేయకుంటే.. పీఎం కిసాన్, రైతు భరోసా, యూరియా రాదు..!



ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. తెలంగాణలోని రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు, సబ్సిడీలు ఎలాంటి ఆటంకం లేకుండా పొందాలంటే 'ఫార్మర్ రిజిస్ట్రీ' లో తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద రూపొందిస్తున్న ఈ డిజిటల్ గుర్తింపు కార్డు ద్వారా అర్హులైన నిజమైన అన్నదాతలకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి తో పాటు రైతు భరోసా, పంటల బీమా, రాయితీ ఎరువులు, విత్తనాలు, పంట రుణాల వంటి ప్రయోజనాలు నేరుగా చేకూరనున్నాయి. భూమి ఉన్న ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్, పట్టాదారు పాస్‌బుక్ వివరాలతో స్థానిక మీసేవ కేంద్రాల్లో లేదా గ్రామాల్లోని వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అర్హులైన రైతులకు ఈ డిజిటల్ ఐడీని కేటాయించేందుకు గాను సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ ఎవరైనా రైతులు ఫార్మర్ రిజిస్ట్రేష్ చేసుకోకుంటే వెంటనే చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ ఐడీ లేకుంటే రైతులు నష్టపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రోగుల వద్ద డబ్బులు వసూలు చేసి కోట్లకు పడగలేత్తిన నిమ్స్ లక్ష్మీభాస్కర్..! ఫార్మర్ ఐడీ లేకుంటే పంట నమోదు చేయడం కుదరదు. అలాగే కేంద్ర పీఎం కిసాన్ కూడా నిలిచిపోయే అవకాశం ఉంది. రైతు భరోసా, యూరియా కూడా నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు దేనికైనా ఫార్మర్ ఐడీ అవసరం పడుతుందని వివరిస్తున్నారు. ఫార్మర్ ఐడీని కేవలం తెలంగాణలోనే కాదు.. దేశం మొత్తం అమలు చేస్తున్నారు. ప్రతి రైతుకు ఒక ఐడీ ఇవ్వాలని కేంద్రం టార్గెట్ గా పెట్టుకుంది. ఈ ఐడీతో రైతులు ఏ పంటలు వేస్తున్నారు. వారికి రుణాలు వచ్చాయా లేదో కూడా చేక్ చేసుకోవచ్చని చెబుతున్నారు. అటు ఏపీలో దాదాపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఉంటే వెంటనే చేసుకోవాలి. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాక్ బుక్ తో మీ సేవ కేంద్రాల్లోకి వెళ్తే వారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తారు. ఇందు కోసం నామమాత్రం రుసుం వసూలు చేస్తారు. లేకుంటే మీ ఊరికి అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ వచ్చినప్పుడు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# భారత ఫార్మా ప్లాంట్‌పై రష్యా డ్రోన్ దాడి.. రూ. 400 కోట్ల నష్టం, ఒకరి మృతి..



ఉక్రెయిన్‌లోని సుమీ నగరంలో ఉన్న భారతీయ పారిశ్రామికవేత్త రాజీవ్ గుప్తా యాజమాన్యంలోని 'కుసుమ్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్' (కుసుమ్ గ్రూప్) ఫార్మా ప్లాంట్‌పై రష్యా.. షాహెద్/ఎఫ్పీవీ డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దారుణ దాడిలో ఫ్యాక్టరీకి చెందిన 52 ఏళ్ల ఇంజనీర్ అక్కడికక్కడే మరణించగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిలో ప్లాంట్ ప్రధాన భవన సముదాయం పూర్తిగా ధ్వంసమైందని, నష్టం విలువ సుమారు 50 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 400 కోట్లు) దాటినట్లు కంపెనీ అంచనా వేసింది. ఈ ఘటనపై కుసుమ్ గ్రూప్ అధినేత రాజీవ్ గుప్తా స్పందిస్తూ.. ఆరు డ్రోన్లతో నేరుగా తమ ప్లాంట్‌లోని ఇంజనీరింగ్ విభాగంపైనే దాడి చేశారని, ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని, కావాలనే లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడి అని స్పష్టం చేశారు. గడిచిన నెల రోజులుగా ఉక్రెయిన్‌లోని ఫార్మా, ఆహార పదార్థాల ఉత్పత్తి స్థావరాలపై రష్యా దాడులను తీవ్రం చేసిందని ఆయన తెలిపారు. ఈ ప్లాంట్ తిరిగి యథావిధిగా పనిచేయడానికి కనీసం 1 నుండి 2 సంవత్సరాల సమయం పడుతుందని.. ప్రస్తుతానికి కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేస్తున్నామని వెల్లడించారు. దాడికి గురైన ప్రదేశం ఎలాంటి సైనిక స్థావరం కాదని, ఉక్రెయిన్‌తో పాటు అనేక సీఐఎస్ దేశాలకు ప్రాణరక్షణ, అత్యవసర మందులను సరఫరా చేసే సాధారణ ఔషధ తయారీ కేంద్రమని భారతదేశంలోని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. రష్యా డ్రోన్లు కుసుమ్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకోవడం ఇది రెండోసారి. గతంలో ఏప్రిల్ 14, 2025న కూడా కంపెనీకి చెందిన ప్రధాన గిడ్డంగి డ్రోన్ దాడిలో పూర్తిగా దగ్ధమైంది. మానవతా దృక్పథంతో నిరంతరం రోగులకు మందులు అందించే తమ పరిశ్రమలను యుద్ధ సంఘర్షణల్లోకి లాగడంపై కంపెనీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ూశ్రీంశీ =ముం రష్యా నుంచి భారత్‌కు డైరెక్ట్ ట్రైన్.. కొత్త రైల్వే కారిడార్‌పై ప్రతిపాదన..రూట్ మ్యాప్ ఇదే.. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగి కుటుంబానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సంతాపం తెలిపారు. రష్యా నిరంతరం వందలాది డ్రోన్లతో సాధారణ పౌర మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఉక్రెయిన్, రష్యాల మధ్య నడుస్తున్న యుద్ధాన్ని ముగించడానికి భారతదేశం నిరంతరం ప్రయత్నిస్తోందని.. రెండు దేశాల అగ్రనేతలతో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతున్నారని భారత ప్రభుత్వం తెలిపింది. 1994లో వ్యాపారం ప్రారంభించి, 1997లో ఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఏర్పాటైన కుసుమ్ గ్రూప్, ఉక్రెయిన్‌లో దెబ్బతిన్నప్పటికీ భారత్‌లోని తన కేంద్రాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా మందుల సరఫరాను కొనసాగిస్తుంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా సౌరవ్ గంగూలీ!

బ్యాటింగ్ కోచ్‌గా యువరాజ్ సింగ్ కోచింగ్ సిబ్బందిని పూర్తిగా తొలగించిన ఢిల్లీ క్యాపిటల్స్

జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ చేతికి డీసీ నిర్వహణ బాధ్యతలు త్వరలోనే కొత్త కోచ్‌ల బృందంపై అధికారిక ప్రకటన ఇప్పటికే జట్టులోకి తిరిగొచ్చిన మాజీ కెప్టెన్ రిషభ్ పంత్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2027 సీజన్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ) యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు ప్రస్తుత కోచింగ్ సిబ్బందిని పూర్తిగా తొలగిస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. హేమాంగ్ బదానీ నేతృత్వంలోని బృందానికి ధన్యవాదాలు తెలుపుతూ, త్వరలోనే కొత్త కోచ్‌లను నియమించనున్నట్లు సంకేతాలిచ్చింది.2024లో సహ యజమాని జేఎస్‌డబ్ల్యూతో కుదిరిన ఒప్పందం ప్రకారం, 2025, 2026 సీజన్లకు జీఎంఆర్ గ్రూప్ జట్టు నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. ఈ సమయంలో హేమాంగ్ బదానీ హెడ్ కోచ్‌గా, వేణుగోపాల్ రావు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, మునాఫ్ పటేల్ బౌలింగ్ కోచ్‌గా, ఇయాన్ బెల్ అసిస్టెంట్ కోచ్‌గా, జాన్ మూనీ ఫీల్డింగ్ కోచ్‌గా వ్యవహరించారు. ఇప్పుడు 2027, 2028 సీజన్లకు నిర్వహణ బాధ్యతలు జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ చేతికి మారడంతో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.కొత్త కోచింగ్ బృందంపై ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడుతుందని తెలిపింది. జేఎస్‌డబ్ల్యూ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న సౌరవ్ గంగూలీ హెడ్ కోచ్ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. భారత మాజీ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ బ్యాటింగ్ కోచ్‌గా, శ్రీలంక దిగ్గజం చమిందా వాస్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా, మాజీ స్పిన్నర్ అమిత్ మిశ్రా స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమితులు కానున్నట్లు తెలుస్తోంది. యువరాజ్, మిశ్రాలకు ఇదే తొలి కోచింగ్ బాధ్యత కానుంది. అయితే, గంగూలీ ప్రస్తుతం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడిగా ఉన్నందున, ఆయన నియామకంపై 'ప్రయోజనాల విరుద్ధత' నిబంధన వర్తిస్తుందా? లేదా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. 2019లో డీసీకి సలహాదారుగా ఉన్నప్పుడు కూడా ఈ సమస్య తలెత్తగా, క్యాబ్ అధ్యక్ష పదవి గౌరవప్రదమైనదేనని ఆయన వివరణ ఇచ్చారు. ఇటీవల బెంగళూరు, ఢిల్లీల్లో జరిగిన డీసీ ట్రయల్స్‌లో గంగూలీ, యువరాజ్, మిశ్రా పాల్గొనడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది.ఇటీవలే లక్నో సూపర్ జెయింట్స్‌కు కుల్దీప్ యాదవ్‌ను ఇచ్చి, తమ మాజీ కెప్టెన్ రిషభ్ పంత్‌ను డీసీ తిరిగి జట్టులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. గత సీజన్‌లో 6వ స్థానంలో నిలిచిన ఢిల్లీ జట్టు, తొలి ఐపీఎల్ టైటిల్ వేటను కొత్త కోచింగ్ బృందంతో కొనసాగించనుంది.

# సూర్యకుమార్‌కు మరో షాక్.. రంజీ జట్టులోనూ దక్కని చోటు!

వైస్ కెప్టెన్‌గా 19 ఏళ్ల ఆయుష్ మాత్రే సూర్య 18 నెలలుగా రెడ్ బాల్ క్రికెట్‌కు దూరం

ముంబయి కెప్టెన్‌గా సిద్ధేశ్ లాడ్ ఎంపిక జట్టులోకి తిరిగొచ్చిన యశస్వి జైస్వాల్

గాయంతో శార్దూల్ తొలి రెండు మ్యాచ్‌లకు దూరం



టీమిండియా నుంచి వరుసగా దూరమవుతున్న సూర్యకుమార్ యాదవ్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రంజీ ట్రోఫీ తొలి మ్యాచ్ కోసం ప్రకటించిన ముంబయి జట్టులో అతడికి చోటు దక్కలేదు. చండీగఢ్‌తో అక్టోబర్ 11న జరిగే మ్యాచ్‌కు సూర్యకుమార్ అందుబాటులో ఉన్నప్పటికీ సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు.అంతేకాదు.. 19 ఏళ్ల యువ బ్యాటర్ ఆయుష్ మాత్రేను జట్టు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. భారత అండర్-19 జట్టుకు ప్రపంచకప్ అందించిన అనుభవంతో భవిష్యత్ కెప్టెన్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మాత్రే ఇప్పటివరకు 13 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు.సూర్యకుమార్ గత 18 నెలలుగా ఒక్క రెడ్ బాల్ మ్యాచ్ కూడా ఆడలేదు. అందుకే ముందుగా కొన్ని మ్యాచ్‌లు ఆడి ఫామ్‌లోకి రావాలని సూచించినట్లు ముంబయి సెలక్షన్ కమిటీ ఛైర్మన్ రమేశ్ పవార్ తెలిపారు. తాను అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ సెలక్షన్ కమిటీకి సూర్య సందేశం పంపినా అతడిని జట్టులోకి తీసుకోలేదు.ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌లోనూ సూర్యకు అవకాశాలు తగ్గిపోయాయి. టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు కెప్టెన్‌గా ఉన్న అతడిని ఈ ఏడాది టీ20 కెప్టెన్సీ నుంచి తప్పించారు. అతడి స్థానంలో శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు చేపట్టాడు.మరోవైపు యశస్వి జైస్వాల్ ముంబయి జట్టులో చోటు దక్కించుకున్నాడు. 16 మంది సభ్యుల జట్టుకు సిద్ధేశ్ లాడ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. న్యూజిలాండ్‌తో నవంబర్‌లో జరగనున్న టెస్టు సిరీస్‌కు ముందు జైస్వాల్‌కు ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది.ముంబయికి శార్దూల్ ఠాకూర్ అందుబాటులో ఉండడు. శిక్షణలో కుడి చేతి మధ్యవేలికి ఫ్రాక్చర్ కావడంతో కనీసం తొలి రెండు మ్యాచ్‌లకు అతడు దూరం కానున్నాడు. గాయం నుంచి కోలుకున్న మాత్రే, లాడ్ ఫిట్‌నెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు.ముంబయి జట్టు: సిద్ధేశ్ లాడ్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, ఆయుష్ మాత్రే (వైస్ కెప్టెన్), దివ్యాంశ్ సక్సేనా, ముషీర్ ఖాన్, సర్ఫరాజ్ ఖాన్, సువేద్ పార్కర్, ఆకాశ్ ఆనంద్ (వికెట్ కీపర్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), శమ్స్ ములానీ, తనుష్ కొటియన్, అథర్వ అంకోలేకర్, తుషార్ దేశ్‌పాండే, మోహిత్ అవస్థి, సిల్వెస్టర్ డిసౌజా, ఓంకార్ టర్మలే.

# హాంగ్‌కాంగ్ సిక్సెస్: భువనేశ్వర్ సారథ్యంలో భారత జట్టు.. తొలి పోరు పాక్‌తోనే!

జట్టులో కృనాల్ పాండ్యా, శశాంక్ సింగ్, నటరాజన్ వంటి ఐపీఎల్ స్టార్లు

గ్రూప్-సిలో భారత్‌తో పాటు పాకిస్థాన్, యూఏఈ

అక్టోబర్ 30న దాయాదితో భారత్‌కు తొలి మ్యాచ్



భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ నెల 30న ప్రారంభం కానున్న హాంగ్‌కాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో భారత జట్టుకు అతడు నాయకత్వం వహించనున్నాడు. ఈ టోర్నీ కోసం ప్రకటించిన జట్టులో ఐపీఎల్‌లో సత్తా చాటిన ఆటగాళ్లకు చోటు కల్పించారు.భువనేశ్వర్‌తో పాటు కృనాల్ పాండ్యా, శశాంక్ సింగ్, రాహుల్ తెవాటియా, నితీశ్ రాణా, రాహుల్ త్రిపాఠి, టి. నటరాజన్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. వీరిలో శశాంక్ సింగ్ మినహా మిగిలిన ఆటగాళ్లందరూ గతంలో భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అనుభవం ఉన్నవారే. బ్యాట్, బాల్‌తో రాణించగల కృనాల్ పాండ్యా, అనుభవజ్ఞుడైన భువనేశ్వర్ జట్టుకు కీలకం కానున్నారు.మొత్తం 12 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-సిలో భారత్‌తో పాటు డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్, యూఏఈ ఉన్నాయి. దీంతో గ్రూప్ దశలోనే దాయాదుల పోరు ఆసక్తి రేకెత్తిస్తోంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు హాంగ్‌కాంగ్‌లోని మిషన్ రోడ్ గ్రౌండ్‌లో ఈ టోర్నీ జరగనుంది.షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్ 30న భారత్ తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఇక అక్టోబర్ 31న యూఏఈతో మరో మ్యాచ్ ఆడుతుంది. ఇతర గ్రూపుల విషయానికొస్తే, గ్రూప్-ఎలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, హాంకాంగ్ ఉండగా, గ్రూప్-బిలో బంగ్లాదేశ్, స్కాట్లాండ్, శ్రీలంక, గ్రూప్-డిలో అఫ్గానిస్థాన్, ఒమన్, దక్షిణాఫ్రికా పోటీ పడుతున్నాయి. టోర్నీకి సంబంధించిన ప్రసార హక్కులు, టికెట్ల వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.




# రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్‌ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



## భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



## 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు



చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.



# అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.




PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040